


www.suryaa.com
# సూర్య
18వ వసంతంలోకి...




శనివారం 12, అక్టోబర్ 2024 | 8 పేజీలు






## విజయానికి సంకేతమే

# దసరా..

### నేడే దసరా పర్వదినం

### ఘనంగా జరిగిన దేవీ నవరాత్రి ఉత్సవాలు



**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, సూర్య (మేజర్ న్యూస్ ) :** తొమ్మిది రోజులు పాటు దేవి నవరాత్రి ఉత్సవాలు ముగిసిన అనంతరం జరుపుకునేందుకు సిద్ధమవుతున్నారు దేవీ నవరాత్రి ఉత్సవాలను భక్తులు గ్రామాల్లో సైతం ప్రత్యేక మండపాలు ఏర్పాటు చేసుకొని ప్రతిమల కు ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు ఈ క్రమంలోనే దసరా పర్వదినము కూడా అత్యంత భక్తి శ్రద్ధలతో ఏర్పాటు చేసుకుంటున్నా రూ దసరా పర్వదినాన్ని పురస్కరించుకొని తమ ఇళ్లలో ప్రత్యేక పూజలు చేసుకున్న అనంతరం గ్రామాల్లో కొత్తగూడెం పట్టణంలోనూ జమ్మి చెట్టుకు పూజలు నిర్వహిస్తుంటారు. 2వ పేజీలో...



## గీతకార్మికులు రక్షణకోసమే

# 'కాటమయ్య రక్షణ కిట్లు'

- రద్దు చేసిన సొసైటీలను పునరుద్ధరించాలి
- వనాల పెంపకానికి ప్రత్యామ్నాయం స్థలాలు కెటాయించాలి
- కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని
- రూ.3.50లక్షల విలువచేసే కిట్లను గీతకార్మికులకు అందించిన ఎమ్మెల్యే

2వ పేజీలో...




## ప్రభుత్వ కొలువు సాధించిన అక్కచెల్లెల్లు

**అశ్వారావుపేట సూర్య, (మేజర్‌న్యూస్)–** అశ్వారావుపేట మండలం నందమూరి నగర్ కాలనీకి చెందిన గారపాటి వెంకటనారాయణ – జయ దంపతుల ఇద్దరు కుమార్తెలు అయిన కావ్య, కవితలు ఇద్దరు డిఎస్సీ ఎస్‌జిటి ఉద్యోగులుగా నియమితులయ్యారు. 2వ పేజీలో...



# గీతకార్మికులు రక్షణకోసమే 'కాటమయ్య రక్షణ కిట్లు'

**కొత్తగూడెం టౌన్,సూర్య (మేజర్ న్యూస్)** – విధినిర్వహణలో గీతకార్మికులకు ఎలాంటి ప్రమాదాలు చోటుచేసుకోకుండా రక్షణ కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కాటమయ్య రక్షణ కిట్లు పంపిణీ చేస్తోందని, ప్రతి కార్మికుడు కిట్ల పంపిణీని పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు కోరారు. నియోజకవర్గ పరిధిలోని 25 మంది శిక్షణపూర్తిచేసుకున్న లబ్దిదారులకు మంజూరైన రూ 3.50లక్షల విలువచేసే కాటమయ్య కిట్లను శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అయన పంపిణి చేశారు. ఈ సందర్బంగా ఏర్పాటైన సమావేశంలో కూనంనేని మాట్లాడుతూ జిల్లాలోని ఏజెన్సీ ప్రాంతాల్లో కల్లుగీత సోసియేటీలను అప్పటి ప్రభుత్వం రద్దు చేసిందని, దీంతో కార్మికులకు ఎక్సయిజ్ శాఖా నుంచి గుర్తింపు కార్డు జారీ అయ్యే పరిస్థితి లేకుండా పోతోందన్నారు. గుర్తింపు కార్డులు లేకపోవడం వల్ల భీమా, పరిహారం, ఇతర సంక్షేమ పథకాలకు కార్మికులు అర్హత కోల్పోతున్నారన్నారు. తక్షణమే రద్దు చేసిన సొసైటీలను పునరుద్దరించాలని, సొసైటీలతో నిమిత్తం లేకుండా గుర్తింపు కార్డులు మంజూరు చేయాలని ఎక్సయిజ్ శాఖకు సూచించారు. సింగరేణి ప్రాజెక్టులు, నీటి ప్రాజెక్టులతో



చెట్లను కోల్పోతున్న కుటుంబాలకు, సోసియేటీలకు వనాల పెంపకానికి జీవో 560 ప్రకారం ప్రత్యామ్నాయ స్థలాలు కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరారు. కాటమయ్య రక్షణ కిట్లను గీత కార్మికులు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలని కార్మికులకు సూచించారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా గౌరవ అధ్యక్షులు, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, బిసి సంక్షేమ శాఖ అధికారిని ఇందిర, ఎక్సైజ్ సీఐ జయశ్రీ, గీతకార్మిక సంఘం రాష్ట్ర నాయకులు చంద్రగిరి శ్రీనివాసరావు, సాంబయ్య, నర్సింహారావు, లగడపాటి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# విజయానికి సంకేతమే దసరా

మొదటి పేజీ తరువాయి

శమీ సమేతే అయితే పాపం అంటూ ప్రతి ఒక్కరూ ఒక కరపత్రంలో తమ కోరికలను రాసుకొని జమ్మి చెట్టుకు పూజలు నిర్వహించుకుని తమ కోర్కెలతో కూడిన కరపత్రాన్ని సమర్పించుకోవడం జరుగుతుంది అందుకోసం గ్రామాలు పట్టణాల్లో కూడా దేవాలయాలకు సంబంధించి ప్రత్యేక ప్రాంతంలో ఏర్పాటు చేయడం జరుగుతుంది జమ్మికి పూజలు చేసుకున్నా అనంతరం అదే సమయంలో పాలపిట్టను చూస్తే తాము గతంలో చేసుకున్న పాపాలు తొలగిపోతాయని ప్రజలు నమ్మకం ఆ నమ్మకాలతోనే పాలపిట్టను చూసేందుకు సమీపంలో ఉన్న పొలాల వైపు అటవీ ప్రాంతాల వైపు భక్తులుగా వెళ్లి పాలపిట్టను చూశాక ఎవరికి వారు వెళ్ళిపోతుంటారు అదే కొత్తగూడెం పట్టణంలో ముర్రేడు వాగు వద్ద ప్రత్యేకంగా ఏర్పాటు చేసే జమ్మి మొక్క వద్దకు వెళ్లిపూజలు నిర్వహించుకుంటారు.

# లాభాల బోనస్ ప్రకటించడంపై హర్షం



**గుండాల, సూర్య (మేజర్ న్యూస్)**– సింగరేణి లాభాల బోనస్ కాంట్రాక్టు కార్మికులకు ప్రకటించడంపై శుక్రవారం మండల కేంద్రంలో కాంట్రాక్టు కార్మికులు హర్షం వ్యక్తపరుస్తూ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 20 సంవత్సరాల నుండి మండలంలో సుమారు 30 మంది కాంట్రాక్ట్ కార్మికులు సింగరేణిలో విధులు నిర్వహిస్తున్నారని వారికి ప్రభుత్వం లాభాల బోనస్ రూ 5వేల చొప్పున అకౌంట్లో జమ చేయడంపై సంతోషం వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పో%శీ%బోయిన ముత్తయ్య, సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులు గుర్రం పుష్పరాజు, చీకటి యాకయ్య, బోస్, అశోక్, వీరస్వామి, రమేష్, సుధాకర్, బాబురావు తదితరులు పాల్గొన్నారు.

# వైభవోపేతంగా శరన్నవరాత్రి ఉత్సవాలు

### విజయదుర్గ దేవి ఆలయంలో అన్నదానం

### కాళికాదేవిగా దర్శమనిచ్చిన అమ్మవారు



**అశ్వారావుపేట సూర్య, (మేజర్‌న్యూస్)**– దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు అశ్వారావుపేట మండల వ్యాప్తంగా ఘనంగా జరుగుతున్నాయి. పట్టణంలోని డ్రైవర్స్ కాలనీ వద్ద గల విజయదుర్గ దేవి ఆలయంలో శుక్రవారం ఉత్సవాలను పురష్కంరించుకొని మండపం వద్ద భక్తులకు అన్న కార్యక్రమంను నిర్వహిచంఆరు. అదే విధంగా స్థానిక శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవస్థానం వద్ద 49వ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా 9వ రోజు అమ్మవారు భక్తులకు శ్రీ కాళికాదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు.



ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. మహిళలచే సామూహిక కుంకుమ పూజలు, సహస్ర నామార్చనలు జరిపారు. ఈ కార్యక్రమంలో అనేక మంది భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకొని పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం నవదుర్గల రూపక బాలికార్చన మరియు సుహాసిని పూజలను భక్తిశ్రద్ధలతో జరిపారు. అదే విధంగా స్థానిక జంగారెడ్డిగూడెం రోడ్‌లోని కనకదుర్గమ్మ ఆలయం, శిరిడి సాయిబాబ దేవాలయం, డ్రైవర్స్ కాలనీ, గుర్రాలచెర్వు సమీపంలో స్వయంభుగా వెలసిన కనకదుర్గమ్మ ఆలయం వద్ద, రామాలయం, మద్దిరావమ్మగుడి సెంటర్‌ల వద్ద దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవోపేతంగా జరుగుతున్నాయి. అమ్మవార్లు వివిద రూపాలలో దర్శనమివ్వగా భక్తులు దర్శించుకున్నారు.

# మహిషాసుర మర్ధిని అలంకారంతో దర్శనమిచ్చిన గణేష్ పాడు అమ్మవారు

### ప్రత్యేక హెూమాలలో పాల్గొన్న మహిళలు..

**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్ )** – గత తొమ్మిది రోజులుగా రంగ రంగ వైభవంగా ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహిస్తూ భక్తుల చే ప్రత్యేక పూజలను అందుకుంటున్న గణేష్ పాడు విజయ దుర్గాదేవి ఆలయంలో శుక్రవారం మహిషాసుర మర్దిని అవతారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆలయ నిర్మాణ దాతలు గారపాటి సూర్యనారాయణ అనురాధ దేవి దంపతుల ఆధ్వర్యంలో ఆలయంలో మహిళా భక్తులు ప్రత్యేక హెూమాలను నిర్వహించారు.ఈ సందర్భంగా గారపాటి దంపతులు భక్తులతో పాటు పీటలపై పూజా కార్యక్రమాలలో పాల్గొని కార్యక్రమాన్ని విజయ పదంలో నడిపించారు.ఈ క్రమంలోనే నిత్యం జరుగుతున్న పూజా కార్యక్రమాలలో మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని నిత్యం పలు రకాల పూలు పళ్ళతో అమ్మవారిని అలంకరించి ప్రత్యేక పూజా కార్యక్రమంలలో పాల్గొంటున్నారు. మానవాళి శ్రేయస్సు కోసం ప్రతి సంవత్సరం దసరా శరన్నవరాత్రులను పురస్కరించుకొని గారపాటి సూర్యనారాయణ అనురాధ దేవి దంపతులు ఉత్సవాలను ఘనంగా నిర్వహించటం ఆనవాయితీగా మారింది మహా దుర్గాదేవి ఆలయాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తూ భక్తుల మన్ననలు పొందుతున్నారు.



# పోలీసు అధికారులకు విజయదశమి శుభాకాంక్షలు తెలియజేసిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు

**కొత్తగూడెం క్రైమ్,సూర్య (మేజర్ న్యూస్)**– చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే దసరా పండుగ ప్రజలందరి జీవితాల్లో సంతోషాన్ని నింపాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు పేర్కొన్నారు. జిల్లా ప్రజలకు పోలీసు అధికారులు, సిబ్బందికి శుక్రవారం ఒక ప్రకటనలో విజయదశమి శుభాకాంక్షలు తెలియజేశారు.చెడు ఎంత శక్తివంతంగా కనిపిస్తున్నప్పటికీ చివరికి మంచితనమే గెలుస్తుందని అన్నారు.ఈ దసరా పండుగను ప్రతి ఒక్కరూ తమ కుటుంబ సభ్యులతో కలిసి సంతోషకరమైన వాతావరణంలో ప్రశాంతంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు.




# ప్రభుత్వ కొలువు సాధించిన అక్కచెల్లెల్లు

మొదటి పేజీ తరువాయి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వీరికి నియామక పత్రాలు అందజేసింది. వీరిది నిరుపేద కుటుంబం వీళ్ళ తండ్రి అయిశ్రీ గారపాటి వెంకటనారాయణ అశ్వారావుపేటలోని పేపర్ బోర్డులో వర్కర్ గా పనిచేసేవారు. అతని అనారోగ్యం కారణంగా ఇంటి వద్దనే ఉండేవారు. వారి పిల్లలైనా కావ్య కవితలు స్థానిక వికేడివిఎస్ ఆర్ కళాశాలలో చదువుకుంటూ సాయంత్రం పిల్లలకు ట్యూషన్ చెప్తూ, ప్రైవేట్ స్కూల్ టీచర్స్ గా, విద్యా వాలంటీర్స్ గా పనిచేశారు. మొదటి నుండి టీచర్ అవ్వాలనే వారి తల్లిదండ్రుల యొక్క కోరికను అక్క చెల్లెల్లు ఇద్దరూ దృఢ సంకల్పంగా మార్చుకుని ఎంతో కష్టపడి చదివి పట్టువదలకుండా ప్రయత్నించారు. అందుకు ఫలితంగా తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన 2024 డీఎస్సీ ఫలితాలలో గారపాటి కావ్య ర్యాంక్ 102, గారపాటి కవిత ర్యాంక్ 186 అద్భుతమైన ర్యాంకులు సాధించి ప్రభుత్వ ఉద్యోగులుగా నియమితులయ్యారు.

### అమ్మవారి పూజా కార్యక్రమాలలో పాల్గొన్న పర్వతనేని ప్రసాద్ దంపతులు..

**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్)** – మండల పరిధిలోని మందలపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న దసరా శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా గురువారం రాత్రి మండల కాంగ్రెస్ నాయకులు పర్వత లేని ప్రసాద్ దంపతులు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారిని పలు రకాల పూలు పళ్ళతో అలంకరించి పూజలో పాల్గొన్నారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో వర్ధిల్లాలని రైతులు పాడిపంటలతో అభివృద్ధి చెందాలని ప్రసాద్ దంపతులు అమ్మవారిని పూజలో కోరినట్లు తెలిపారు. ఈ క్రమంలోనే పూజా కార్యక్రమాలలో పాల్గొనే భక్తులకు పర్వత నేను ప్రసాద్ దంపతులు ప్రసాదములను అందజేశారు. ఈ దిశలోనే అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని ప్రసాదములను స్వీకరించారు అనంతరం బతుకమ్మ కోలాటం నృత్యాలలో పాల్గొని భక్తులను ఉత్సాహపరిచారు.



## నియోజకవర్గ ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే కూనంనేని



**కొత్తగూడెం టౌన్, సూర్య (మేజర్ న్యూస్)–** రాష్ట్ర ప్రజలకు, కొత్తగూడెం నియోజకవర్గ ప్రజలకు సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని, పండుగను ఐకమత్యంతో జరుపుకొని మతసామరస్యాన్ని చాటాలన్నారు. దసరా సందర్భంగా జమ్మి పూజలు జరిగే ప్రాంతాల్లో మున్సిపల్, గ్రామపంచాయతి శాఖలు ప్రజలకు అలంటి అసౌకర్యాలు కలగకుండా చర్యలు తీసుకోవాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పొలిసు శాఖ కఠినంగా వ్యవహరించాలని సూచించారు. సద్దుల బతుకమ్మ సందర్భంగా గాట్లు, బస్తి, గ్రామ సెంటర్లలో ఏర్పాట్ల పట్ల మున్సిపల్, గ్రామపంచాయతి శాఖల అధికారులను, నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించిన ఉత్సవ కమిటీలను అయన అభినందించారు.

## జిల్లా ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలిపిన కలెక్టర్ జితేష్ వి. పాటిల్



**కొత్తగూడెం కలెక్టరేట్,సూర్య (మేజర్ న్యూస్)** – దసరా పండుగ ప్రతీ ఒక్కరి జీవితాల్లో వెలుగులు నింపి విజయాలు చేకూర్చాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ అన్నారు.దసరా పండుగను పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ ప్రజలకు దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఊరూ, వాడా, చిన్నా,పెద్ద తేడా లేకుండా తొమ్మిది రోజుల పాటు ప్రకృతిలో లభించే వివిధ రకాల పూలతో బతుకమ్మలు పేర్చి బతుకమ్మ పాటలకు కోలాటాలు, నృత్యాలతో ఎంతో సందడి చేశారని అన్నారు. విజయానికి ప్రతీకగా జరుపుకునే దసరా పండుగను ప్రజలు ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని, ఈ దసరా పండుగ జిల్లా ప్రజలందరి జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని ఆయన ఆకాంక్షించారు. జిల్లాలో చేపట్టిన అన్ని కార్యక్రమాలు విజయవంతం కావాలని, అభివృద్ధిలో భద్రాద్రి జిల్లా ఆదర్శంగా నిలవాలని, అమ్మవారిని ప్రత్యేకంగా వేడుకున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు.

## ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలిపిన నాగా సీతారాములు



**సుజాతనగర్, సూర్య (మేజర్ న్యూస్)–** కొత్తగూడెం నియోజకవర్గ ప్రజలకు టిపిసిసి సభ్యులు నాగా సీతారాములు శుక్రవారం ఒక ప్రకటనలో విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని, పండుగను ఐకమత్యంతో జరుపుకొని మతసామరస్యాన్ని చాటాలన్నారు. ఈ దసరా పండుగ జిల్లా ప్రజలందరి జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని ఆయన ఆకాంక్షించారు.

## ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలిపిన మునిపల్ చైర్ పర్సన్ సీతాలక్ష్మి



**కొత్తగూడెం అర్బన్, సూర్య (మేజర్ న్యూస్)–** కొత్తగూడెం నియోజకవర్గ ప్రజలకు కొత్తగూడెం మునిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి శుక్రవారం ఒక ప్రకటనలో విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని, పండుగను ఐకమత్యంతో జరుపుకొని మతసామరస్యాన్ని చాటాలన్నారు. దసరా సందర్భంగా జమ్మి పూజలు జరిగే ప్రాంతాల్లో మున్సిపల్ శాఖ సిబ్బంది ప్రజలకు అలంటి అసౌకర్యాలు కలగకుండా చర్యలు తీసుకోవాల సూచించారు. సద్దుల బతుకమ్మ సందర్భంగా బస్తి, గ్రామ సెంటర్లలో ఏర్పాట్ల పట్ల మున్సిపల్ అధికారులను, నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించిన ఉత్సవ కమిటీలను ఆమె అభినందించారు.

## ప్రైవేట్ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర నీటిపారుదల శాఖ కార్పొరేషన్ చైర్మన్, ఎమ్మెల్యే





**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్) –** మండల పరిధిలోని గుంపెన పంచాయితీ కట్టుగూడెం గ్రామంలోని కాంగ్రెస్ నాయకులు బేతిని హనుమంతరావు గృహంలోని ప్రైవేట్ కార్యక్రమంలో శుక్రవారం రాష్ట్ర నీటిపారుదల శాఖ కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయ్ బాబు, ఎమ్మెల్యే జారే ఆదినారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉప్పలమ్మ దేవతను దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వారు మండలంలోని పలు సమస్యలపై మండల నాయకులతో చర్చించి పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈనెల 12వ తేదీన అశ్వరావుపేట మండలం నారివారిగూడెం గ్రామంలోని పామాయిల్ ఫ్యాక్టరీలో జరిగే పామాయిల్ సాగు అధిక దిగుబడులకు తెగుల నివారణకు రైతులకు అవగాహన సదస్సు నిర్వహించబడుతుందని, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు పాల్గొంటున్నారన్నారు. ఆ కార్యక్రమానికి మండలంలోని రైతులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పర్సా వెంకటేశ్వరావు వేముల రమణారావు, మల్లెల నరసింహారావు నున్నా బసవయ్య, దుబ్బాకుల రాము, మరకల లక్ష్మారెడ్డి, వీరబోయిన నాగేశ్వరావు, యువజన నాయకులు వేముల నరేష్ బాబు , మైనార్టీ నాయకులు అహ్మద్, రహీం, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సారాపై సమరం



**చర్ల, సూర్య (మేజర్ న్యూస్):** ప్రశాంతంగా ఉన్న పచ్చని కాపురాల్లో గుడుంబా చిచ్చు పెడుతోంది. ఏందనకా వాడనకా కూలీ నాలీ చేసి కష్టించి పనిచేయగా వచ్చిన డబ్బులను కుటుంబ కుటుంబ యజమానులు నాటు సారాకు తగలేస్తుండడంతో కుటుంబాల్లో లేనిపోని గొడవలు తలెత్తుతున్నాయి. గతంలో గుట్టుచప్పుడుగా నడిచిన నాటుసారా విక్రయాలు ప్రస్తుతం తమకేమీ కాదనే ధీమాతో బాహాటంగానే అమ్మకాలు జరుపుతున్నారు. సులభంగా డబ్బు సంపాదించవచ్చనే ఉద్దేశంతో ఒకరిని చూసి మరొకరు నాటుసారా అమ్మకాలు సాగిస్తున్నారు. నాటుసారా వల్ల కుటుంబాలు కుదేలవుతున్నాయి, పచ్చని పల్లెల్లో గొడవలు జరుగుతున్నాయి. గుడుంబా అమ్మకాలను నిరోధించవలసిన ఎక్సైజ్ శాఖ అధికారులు మామూళ్ల మత్తులో జోగుతూ తమకేమీ పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు సర్వత్రా వ్యక్తం అవుతున్నాయి. ఈ కారణంగానే గుడుంబా విక్రేతలు మరింతగా రెచ్చిపోతూ అమ్మకాలు కొనసాగిస్తున్నారు. వారిని గుడుంబా అమ్మ వద్దని చెప్పినా వారు పెడచెవిని పెట్టడంతో శుక్రవారం చర్ల మండలం లింగాపురం గ్రామపంచాయతీ పరిధిలోని లింగాపురం గ్రామస్తులంతా ఏకమై సారా పై సమరం ప్రకటించారు. గ్రామంలో గుడుంబా విక్రయిస్తున్న ఎనిమిది మంది వ్యాపారుల వద్దకు వెళ్లి వారి వద్దనున్న గుడుంబాను పారబోశారు. మరొకసారి గుడుంబా అమ్మకాలు జరిపితే ఊరుకోబోమని హెచ్చరించారు. కాగా ఒక్క లింగాపురం గ్రామంలోనే 8 మంది గుడుంబా వ్యాపారులు ఉంటే మండల వ్యాప్తంగా ఉన్న గ్రామాలలో ఇంకెంతమంది ఉంటారోనని ప్రజలు ఆశ్చర్య వ్యక్తం చేస్తున్నారు. కుటుంబాలలో చిచ్చు పెడుతున్న నాటుసారా విక్రయాలను ఎక్సైజ్ శాఖ అధికారులు నిరోధించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## పోస్ట్ ఆఫీస్ లో మీ సొమ్ము పొదుపు చేసుకోండి : రంజిత్ కుమార్ చౌదరి




**లక్ష్మీదేవిపల్లి,సూర్య (మేజర్ న్యూస్) –** తపాలా శాఖ వారోత్సవాలలో భాగంగా కొత్తగూడెంసబ్ డివిజన్ అసిస్టెంట్ సూపరింటెంట్ రంజిత్ కుమార్ చౌదరి, సబ్ డివిజన్ పరిధిలో గల సాటి వారిగూడెం, లోతువాగు, చేతకొండ బ్రాంచ్ పోస్ట్ ఆఫీస్ ల పరిధిలో గల గ్రామ ప్రజలకు సమావేశాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఆయన మాట్లాడుతూ పోస్ట్ ఆఫీస్ లలో ఎన్నో పథకాలతో పాటుగా, భీమా కు సంబంధించిన ఎన్నో పాలసీస్ ఉన్నాయని ప్రజానీకం వాటి గురించి పూర్తి గా అవగాహనా చేసుకొవాలన్నారు. ప్రజలు సొమ్మును పోస్ట్ ఆఫీస్ లో పొదుపు చేసుకోవటం ద్వారా,భద్రతతో పాటుగా ఆకర్షనీయ వడ్డీ రేటు పొందవచ్చని ఆయన తెలియజేసారు. పోస్ట్ ఆఫీస్‌లో ఆర్‌డి, ఎస్‌బి, ఎస్ఎస్ఏ, పిపిఎఫ్, కేవిపిటిడి, ఎస్‌సిఎస్ఎస్, ఎన్ఎస్‌సి వంటి ఎన్నో పొదుపు పథకాలు,ఆర్‌పిఎల్ఐ, పిఎల్ఐ వంటి భీమా పథకాలు ఉన్నయని వాటిని అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మెయిల్ ఓవర్ సీర్ జె. సత్యనారాయణ, శ్రీనివాస్, వెంకన్న, రామవరం సబ్ ఆఫీస్ జిడిఎస్ స్టాఫ్ పాల్గొన్నారు.




## రాజీవ్ గృహకల్ప ప్రజలకు మాట ఇచ్చి నిలుపుకున్న ఎమ్మెల్యే కూనంనేని

### కొత్త బోర్ ను ప్రారంభించిన కౌన్సిలర్ రాజకుమారి



**కొత్తగూడెం అర్బన్,సూర్య (మేజర్ న్యూస్)** – మున్సిపాలిటీ పరిధిలోని 16వ వార్డు న్యూ గొల్లగూడెంలో రాజీవ్ గృహకల్ప ప్రజలకు ఎమ్మెల్యే కూనంనేని ఆదేశాల మేరకు మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతా లక్ష్మి, మున్సిపల్ కమిషనర్ శేషంజన్ స్వామి సూచనల కొత్త బోర్ వేయించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వార్డు కౌన్సిలర్ మాచర్ల రాజకుమారి హాజరై ముందు కొబ్బరికాయ కొట్టి బోర్ ని ఆన్ చేశారు. ఈ సందర్భంగా రాజకుమారి మాట్లాడుతూ ఎమ్మెల్యే కూనంనేని ఇచ్చిన మాట నిలుపుకున్నారన్నారు. ఎల్లప్పుడూ ప్రజల పక్షాన నిలబడే ఎర్రజెండా పార్టీ ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటూ నిరంతరం ప్రజాసేవలో ఉంటూ నిరంతర శ్రామికుడిగా పేద బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి అలాగే నిరంతరం ప్రజల మధ్యలో ఉంటూ వారి సమస్యలను వెనువంటనే తీరుస్తున్న ఎమ్మెల్యేకి వార్డు ప్రజల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఏఈ నవ్య, జ్యోతి, వర్క్ ఇన్స్పెక్టర్ ఫయాజ్, తిరుపతి, వార్డు ప్రజలు వేముల పవన్ కుమార్, ఆరెల్లి శ్రీనివాస్, లాగిశెట్టి ప్రసాద్ ,గంగా, లక్ష్మి, హసీనా, సరిత, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికై 'భట్టికి' వినతి



**బోనకల్ సూర్య (మేజర్ న్యూస్ ):** పలు అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపనకై శు క్రవారం మండల పరిధిలోని లక్ష్మీపురం గ్రామానికి వచ్చిన ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కి బోనకల్ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో గ్రామంలో ప్రజలు నిత్యం ఎదుర్కొంటున్న సమస్యలపై వినతి పత్రం అంది ంచారు. మండల కేంద్రమైన బోనకల్ లోని జి పి సెంటర్ వద్ద కూడలి ప్రాంతం వద్ద ప్రధాన రహదారిలో రింగ్ లేకపోవడం వల్ల ప్రమాదాయాలకు నిలయంగా మారి తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతు న్నాయని ఇటీవల కాలంలో ఇద్దరు మృత్యువాత పడ్డారని, ప్రమాదాలకు ద్విచక్ర వాహనదారులు తీవ్ర గాయాలు పాలవుతున్నారని ప్రభుత్వం వెంటనే ఆ కూడలి ప్రాంతంలో రింగు ఏర్పాటు చేయాలని కోరారు. గ్రామంలోని ప్రజలకు రాత్రివేళల్లో ఆరోగ్యపరమైన సమస్యలు తలెత్తితే వైద్యం అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ప్రజల సమస్యలను దృష్టిలో ఉంచుకొని మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 24 గంటలు వైద్య సేవలు అందే విధంగా చూడాలని, స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిని 30 పడకల ఆసుపత్రిగా అప్ గ్రేట్ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. బోనకల్ లో ఆర్ఓబి బ్రిడ్జి పై విద్యుత్తు లైట్లు లేక రాత్రి వేళలో ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలకు లోనవుతున్నారని, ఆర్ఓబి బ్రిడ్జి కి మెట్లు లేకపోవడం వలన పలు గ్రామాల నుండి బోనకల్ కు వివిధ పనులపై వచ్చే ప్రజలు రైల్వే ట్రాక్ దాటుతూ రైలు ప్రమాదాలకు గురవుతున్నారని తెలిపారు. వినతి పత్రం అందించిన వారిలో సిపిఎం రాష్ట్ర నాయకులు పొన్నం వెంకటేశ్వరరావు, సిపిఎం మండల కమిటీ సభ్యులు తెల్లాకుల శ్రీనివాసరావు, సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శి ఉప్పర శ్రీను, నాయకులు చేబ్రోలు రవి, నారపోగు జాన్ సైమన్ తదితరులు ఉన్నారు

# ఘనంగా దేవి నవరాత్రి ఉత్సవాలు



**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్)** తెలంగాణ ప్రజల అతి పెద్ద పండుగ దసరా ఉత్సవాలు ఖమ్మం జిల్లా ముదిగొండ వల్లభి లో ఘనంగా నిర్వహించారు. బతుకమ్మ పండుగ మొదటి రోజు నుండి చివరి సద్దుల బతుకమ్మ పండుగ వరకు భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. చివరి రోజున రంగు రంగుల పూలతో బతుకమ్మ ను పేర్చి గౌరమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామం లోని ప్రజలందరూ కన్నుల పండుగగా ఈ ఉత్సవాన్ని వైభవంగా జరుపుకున్నారు.

# సెల్ దుకాణంలో రూ. 70 వేల విలువైన ఫోన్లు చోరీ



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్** మండల కేంద్రంలో ఓ సెల్ పాయింట్లో చోరీ జరిగింది. బాధితుడు కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. నేలకొండపల్లి కి చెందిన న్యూ ఎన్.ఆర్.సెల్ పాయింట్ లో గురువారం అర్ధరాత్రి గుర్తు తెలియని దొంగలు చోరీకి పాల్ప డ్డారు. దుకాణం షట్టర్ ను పగలగొట్టి అందులో ఉన్న కొత్త ఫోన్లు 14,సెల్ఫోన్లు, కస్టమర్స్ కు చెందిన 7 ఫోన్లు తదితర వాటి విలువ దాదాపు రూ.70 వేల వరకు ఉంటుందని బాధితుడు శ్రీకాంత్ సానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశాడు. అదేవిధంగా పక్కనే ఉన్న మరో రెండు దుకాణాలకు కూడా సూరి కి ప్రయత్నించాడు. బాధితుల ఫిర్యాదు మేరకు క్లూస్ టీమ్ లు ఘటన స్థలమును సందర్శించి పరిశీలించారు. మండల కేంద్రంలో సీసీ కెమెరాలు లేకపోవడం వలన సూర్యలు జరుగుతున్నాయని పలువురు వాపోతున్నారు.

# ఎన్నికల సమయంలోనే రాజకీయాలు ..ఎన్నికల తర్వాత అభివృద్ధి ప్రధాన ధ్యేయం

**-డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సభలో ప్రతిపక్షాలకు అరుదైన గౌరవం**

**-ప్రతిపక్షాలను వేదికపైకి ఆహ్వానించి సభలో మాట్లాడించే అవకాశం కల్పించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క**







**మధిర, సూర్య మేజర్ న్యూస్:** ఎన్నికల సమయంలోనే రాజకీయాలు ..ఎన్నికల తర్వాత రాష్ట్ర అభివృద్దే ప్రధాన ధ్యేయమని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క బలంగా విశ్వసిస్తారు అనటానికి మధిర నియోజకవర్గం, బోనకల్ మండలం లక్ష్మీపురం గ్రామంలో శుక్రవారం జరిగిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ భవన నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమం అనంతరం ఏర్పాటు చేసిన సభ వేదికే దీనికి నిదర్శనం. సభా వేదిక పైకి ప్రతిపక్ష పార్టీల నాయకులను ఆహ్వానించి అరుదైన గౌరవం ఇచ్చారు. సిపిఐ పార్టీ నుంచి జితేందర్ రెడ్డి, సిపిఎం పార్టీ నుంచి పొన్నం వెంకటేశ్వరరావు, బిఆర్ఎస్ పార్టీ నుంచి ముత్తారం వెంకటి లను వేదిక పైకి ఆహ్వానించడమే కాకుండా వారితో మాట్లాడించడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. రాజకీయాల్లో భట్టి విక్రమార్క వ్యవహరించే హుందాతనం, గొప్పతనం గురించి సభలో మాట్లాడుకోవడం విశేషం. ప్రజాస్వామ్య విలువలకు భట్టి ఇచ్చే గౌరవం గురించి అంతా చర్చించుకున్నారు. ప్రతిపక్ష పార్టీల నాయకుల సైతం వేదికపైకి ఆహ్వానించి గౌరవించడం పట్ల సభా వేదికలోని ప్రజలందరూ హర్షం వ్యక్తం చేశారు.

# అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన మంత్రి తుమ్మల రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్

**– దేవి నవరాత్రి ఉత్సవ పూజల్లో పాల్గొన్న మంత్రి తుమ్మల**



**కల్లూరు సూర్య మేజర్ న్యూస్ అక్టోబర్ 11:** పట్టణంలోని పుల్లయ్య బంజర వీధిలో ఏర్పాటు చేసిన దేవి నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం ఉదయం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ లు ప్రత్యేక పూజ కార్యక్రమాల్లో పాల్గొని అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు పసుమర్తి చంద్రరావు ఏఎంసి మహిళా చైర్మన్ భాగం నీరజాదేవి ప్రభాకర్ చౌదరి బీ సీ సంఘం సత్తుపల్లి నియోజకవర్గ అధ్యక్షులు ఆళ్లకుంట నరసింహారావు కమిటీ సభ్యులు సముద్రాల పుల్లారావు చిత్తలూరు నగేష్ చారుగుండ్ల శ్రీ లక్ష్మీ నాగశ్రీ తదితరులు పాల్గొన్నారు.

# దుర్గా మాత పూజలో పాల్గొన్న మువ్వా విజయ్ బాబు







**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...** వియం బంజర్, లంకపల్లి గ్రామాల్లోని దుర్గా మాత అమ్మవారి పూజా కార్యక్రమాలలో మువ్వా విజయ్ బాబు పాల్గొన్నారు. పెనుబల్లి మండలంలో 9 వ రోజు బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. విజయ దశమి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా దుర్గామాత కాళికా దేవి అవతారంలో దర్శనమిచ్చారు. వియం బంజర్ సోమ్లా నాయక్ తండా లోని బాలు స్వామి శ్రీ కృష్ణుడి మందిరంలో ఏర్పాటు చేసిన అమ్మవారి మందిరంలో జరిపిన బతుకమ్మ వేడుకలకు భారీ నీటి పారుదల అభివృద్ధి సంస్థ చైర్మన్ మువ్వా విజయ్ బాబు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. బాలు స్వామి ఆధ్వర్యంలో మందిర సాంప్రదాయ మర్యాదలతో భానోతు కృష్ణ దంపతులు మువ్వా విజయ్ బాబుకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మువ్వా పెనుబల్లి మండల ప్రజలకు విజయ దశమి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చెక్కిలాల మోహన్ రావు, వంగా గిరిజాపతి, వంగా దామోదర్,యలమర్తి వెంకటేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
శనివారం 12 అక్టోబర్ 2024

# విద్యలో సమూలమైన విప్లవాత్మక మార్పులు తీసుకురావడమే ప్రభుత్వ లక్ష్యం

**- అత్యధిక వసతులతో 25 ఎకరాలలో స్కూల్ నిర్మాణం**
**- కుల,మత వర్గాంతరాలు లేని విద్యాలయం**
**-క్రీడలను ప్రోత్సహించేలా విద్యార్థులకు అవసరమైన సదుపాయాలు**
**-వచ్చే విద్యా సంవత్సరం నాటికి నిర్మాణాలు పూర్తి**
**-లక్ష్మీపురంలో యంగ్ ఇండియా రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఉప ముఖ్యమంత్రి భట్టీ**












**బోనకల్ సూర్య (మేజర్ న్యూస్):**
విద్యలో సమూలమైన విప్లవాత్మక మార్పులు తీసుకురావడమే ప్రభుత్వ లక్ష్యమని ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. శుక్రవారం ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి, వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్, కలెక్టర్ ముజ్మిల్ ఖాన్ లతో కలిసి మండల పరిధిలోని లక్ష్మీపురంలో సుమారు 25 ఎకరాలలో చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజల జీవితాలను సమానంగా మార్చగలిగే విద్యా వ్యవస్థకు అధికంగా నిధులు కేటాయించామని ప్రపంచంలో పోటీపడే విధంగా మన విద్యార్థులను తయారు చేసుకునేందుకు అవసరమైన సిలబస్, మౌలిక వసతులు ఏర్పాటు చేసుకోవాలని, భవిష్యత్తులో ప్రపంచానికి మానవ వనరులను యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ప్రారంభించామన్నారు. కులమతాల పేరుతో విడదీయకుండా ఉమ్మడి కుటుంబాల అందరిని కలుపుకొని ముందుకు తీసుకువెళ్లాలని ఉద్దేశంతో సమీకృత విద్యాసంస్థలు ఏర్పాటు చేసి అన్ని వర్గాల ప్రజలకు విద్యను అందించాలని నాంది పలికామన్నారు. సమీకృత రెసిడెన్షియల్ పాఠశాలల ఆలోచన వచ్చినప్పుడు ఇది సాధ్యమేనా అని నవ్వుల పాలు అంశంగా ప్రతిపక్షాల భావించాయన్నారు. ప్రభుత్వం విద్య వైద్యానికి ప్రాధాన్యతిస్తుందని బడ్జెట్లో స్పష్టంగా తెలిపామన్నారు. సంకల్పం చిత్తశుద్ధి ఉంటే చేసే పని మంచిది అయితే సాధ్యం కానిది ఏదీ లేదన్నారు. సుమారు 5,000 కోట్ల రూపాయలు ఇంటిగ్రేటెడ్ విద్యాసంస్థలు ఖర్చు చేయబోతున్నామని పేర్కొన్నారు. వచ్చే విద్యా సంవత్సరం నాటికి పాఠశాల పూర్తి చేసి పిల్లలు వీటిలో చదువుకునేలా ఆదేశాలు జారీ చేశామన్నారు ఈ పాఠశాలలో ఏ విధంగా ఉండాలి అనే అంశంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తాను మూడు నెలలుగా కసిరిస్తూ చేస్తున్నామని పలు అంశాలపై కూలంకంగా చర్చించామన్నారు. విద్యార్థులకు అవసరమైన సకల సదుపాయాలు ఇంటిగ్రేటెడ్ విద్యాసంస్థలకు పొందుపరిచిన తర్వాతనే లక్ష్మీపురంలో భూమి పూజ చేస్తున్నామన్నారు. విద్యార్థి కేవలం పాఠాలు చెప్పడం పాఠ్యాంశాలు తెలుసుకోవడం మాత్రమే కాదని, విద్య మనల్ని సమగ్రంగా మార్చే అద్భుతమైన ఆయుధమని అన్నారు. ఇంటిగ్రేటెడ్ విద్యాసంస్థలు అన్ని వర్గాల వారికి అడ్మిషన్స్ ఇస్తామని, మౌలిక వసతులు పూర్తిస్థాయిలో ఉంటాయని అన్నారు. గతంలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యుత్ బిల్లులు,కిటికీ ఫర్నిచర్ కి తలుపులు వంటి కనీస అవసరాలు తీర్చలేదని, ఈ ప్రజా ప్రభుత్వం 1100 కోట్లు కేటాయించి గ్రామాల్లో డ్వాక్రా మహిళా సంఘాలచే ఏర్పాటుచేసిన అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా బాగు చేశామని అన్నారు. ప్రభుత్వ విద్యా సంస్థలకు ఉచిత విద్యుత్ సరఫరాను ప్రారంభించామన్నారు. ప్రజా ప్రభుత్వంలో 21, 419 ఉపాధ్యాయులకు ఒకేసారి పదోన్నతులు కల్పించామని, 34,000 మంది పైగా ఉపాధ్యాయులను పారదర్శకంగా బదిలీ చేశామన్నారు కోపక ప్రభుత్వ పాఠశాలలో సమస్యలను పరిష్కారం చేస్తూ ఇంటిగ్రేటెడ్ విద్య సంస్థల నిర్మాణం చేపట్టామని తెలిపారు. లక్ష్మీపురం చుట్టుపక్కల గ్రామాలు సమాజంలోని రుగ్మతలపై పోరాటం చేశారని, స్వాతంత్ర పోరాటం సాయుధ రైతాంగ పోరాటం పెద్ద ఎత్తున జరిగిందని అన్నారు. పోరాటాలు చేసిన మహనీయుల త్యాగాలు వృధా పోవద్దని ఆ మహనీయుల నవ సమాజ నిర్మాణం కోసం పని చేశారని అన్నారు. సంపద సృష్టించి పేదల అభ్యున్నతికి ఖర్చు చేస్తామని ప్రతి ఒక్కరు ఎదగాలని అన్ని వర్గాల ప్రజలు ఎదిగేందుకు కావలసిన నిర్ణయాలు ఈ ప్రజా ప్రభుత్వం తీసుకుంటుందని వీటిని అడ్డుకునేందుకు కొంతమంది విష ప్రయత్నం చేస్తున్నారని వాటికి అడ్డుకట్ట వేసి ముందుకు పోతామని, అడ్డంకులు సృష్టిస్తే భయపడి అభివృద్ధి ఆపుతామని ఎవరైనా అనుకుంటే పొరపాటు అన్నారు. ఇంటిగ్రేటెడ్ విద్యాసంస్థల పరిశీలించేందుకు అనేక మంది వస్తారని వారి రాకపోకలకు ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకున్నామన్నారు. పాతర్లపాడు నుండి గోవిందపురం 6 కిలోమీటర్ల రోడ్డుకు 20 కోట్లు రేపల్లెవాడ నుండి లక్ష్మీపురం 6.8 కోట్లు లక్ష్మీపురం నుంచి పాతర్లపాడు రోడ్డు నిధులు మంజూరు చేశామన్నారు. ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురామిరెడ్డి మాట్లాడుతూ ఇంటిగ్రేటెడ్ విద్యా సంస్థల రూపకల్పంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క పాత్ర కీలకమైందన్నారు. అన్ని వర్గాల పిల్లలు ఒకే చోట చదువుకునేందుకు అవసరమైన యంగ్ ఇండియా రెసిడెన్షియల్ పాఠశాలకు చాలా ప్రత్యేకత ఉందన్నారు. సకల సౌకర్యాలతో ప్రభుత్వం నిర్మిస్తున్న అన్నారు. తెలంగాణలోని ప్రజా ప్రభుత్వం నిర్మించి పాఠశాలలు ఇతర రాష్ట్రాలకు ఆదర్శం కావాలని ఎంపీ ఆకాంక్షించారు.కార్యక్రమంలో వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్, కలెక్టర్ ముజ్మిల్ ఖాన్ రాష్ట్ర చేనేత హస్తకళల అభివృద్ధి సంస్థ చైర్మన్ నాయుడు సత్యనారాయణ గౌడ్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, డీఈవో సోమశేఖర శర్మ, ఆర్ అండ్ బి ఎస్ఈ హేమలత, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, సిపిఎం సిపిఐ రాష్ట్ర నాయకులు పొన్నం వెంకటేశ్వరరావు జమ్ముల జితేందర్ రెడ్డి, ఖమ్మం డిసిసిబి చైర్మన్ దొండపాటి వెంకటేశ్వరరావు, మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరరావు, టిపిసిసి సభ్యులు పైడిపల్లి కిషోర్ కుమార్, డిసిసి కార్యదర్శి బంధం నాగేశ్వరరావు కాంగ్రెస్ పార్టీ యువ నేత బీపీ నాయక్ రజక సంఘం జిల్లా నాయకుడు తమ్మారపు బ్రహ్మయ్య, మాజీ జడ్పిటిసి మోదుగు సుధీర్ బాబు, మాజీ సర్పంచులు ఉమ్మనేని బాబు, భూక్య సైదా నాయక్, ఎంఈఓ దామాల పుల్లయ్య, తహసిల్దార్ పున్నం చందర్, ఎంపీడీవో రవికుమార్ వివిధ శాఖల అధికారులు, విద్యార్థులు, పాల్గొన్నారు.

# అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం పట్టివేత



**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్):**
అక్రమంగా వాహనంలో తరలిస్తున్న 18 క్వింటాల రేషన్ బియ్యాన్ని గురువారం రాత్రి 11 గంటల సమయంలో పట్టుకున్నట్లు ఎస్సై కడగండ్ల మధుబాబు తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం గురువారం రాత్రి 11 గంటల సమయంలో బోనకల్ గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద తన సిబ్బందితో వాహనాలు తనిఖీ చేస్తున్నట్లు తెలిపారు. ఇదే సమయంలో లోడుతో వస్తున్న ఏపీ 20 ఎక్స్ 8704 నెంబర్ గల వాహనాన్ని తనిఖీ చేయగా ఆ వాహనంలో రేషన్ బియ్యం ఉన్నట్లు గుర్తించినట్లు పేర్కొన్నారు. పరిశీలించగా రేషన్ బియ్యంగా గుర్తించారు. బియ్యం వాహనాన్ని అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్ కు తరలించారు. విచారణలో ఈ బియ్యం మండల పరిధిలోనే గోవిందాపురం ఎల్ గ్రామానికి చెందిన షేక్ పెంటు సాహెబ్ కు చెందినవిగా నిర్ధారణ అయినట్లు ఎస్సై తెలిపారు. శుక్రవారం షేక్ పెంటు సాహెబ్ పై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. ఇది ఇలా ఉండగా గత నెల 10 సెప్టెంబర్ న ఓ ఇంట్లో నిల్వ ఉంచిన ఎనిమిది క్వింటాల రేషన్ బియ్యాన్ని విజిలెన్స్ అధికారులు పట్టుకున్న సంగతి విధితమే. నెల రోజుల వ్యవధిలోని షేక్ పెంటు సాహెబ్ 18 క్వింటాళ్ల రేషన్ బియ్యం ఆంధ్ర ప్రాంతానికి తరలిస్తూ పోలీసులకు పట్టు పడటం విశేషం.

# ఖమ్మం అర్బన్ తాశీల్దార్ ఆకస్మిక బదిలీ

**సూర్య ప్రతినిధి ఖమ్మం**
ఖమ్మం అర్బన్ మండలంలో సంవత్సర కాలంగా పనిచేస్తున్న తాసిల్దార్ చిట్టెంపల్లి స్వామి ని, గురువారం అర్ధరాత్రి పొద్దు పోయాక ఖమ్మం కలెక్టరేట్ కు బదిలీ చేశారు ఇటీవల నూతన ఉపాధ్యా యులుగా ఎంపికైన వారికి, వైద్య ఆరోగ్యశాఖలో కొత్తగా ఉద్యోగాలు పొందిన వారికి కుల ధ్రువీకరణ పత్రాలు జారీ చేయడంలో నిర్లక్ష్యం వహించటం పై గత సోమవారం కలెక్టరేట్లో జరిగిన గ్రీవెన్స్ లో ఫిర్యాదులు రాగా కలెక్టర్ ముజ్మిల్ ఖాన్ తాసిల్దార్ పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన నేపథ్యంలో ఈ బదిలీ జంగటంచర్చనీయాంశంగామారింది.

ఇన్చార్జి తాసిల్దార్ గా కల్పన స్వామి బదిలీ నేపథ్య ంలో ప్రస్తుతం అర్బన్ మండలంలో ఎన్నికల నాయబ్ తాసిల్దార్ గా పనిచేస్తున్న సూర్యదేవర కల్పనకు ఇన్చార్జి తాసిల్దారుగా నియమించారు ఈ మేరకు శుక్రవారం కార్యాలయంలో ఆమె బాధ్యతలు స్వీకరించారు

# దేవి నవరాత్రుల సందర్భంగా ఉపముఖ్యమంత్రి బట్టి సతీమణి మల్లు నందిని ప్రత్యేక పూజలు





**సూర్య ప్రతినిధి ఖమ్మం**
శ్రీ దేవి నవరాత్రి ఉత్సవ కమిటీ కవిరాజు నగర్ రోడ్ గౌరవ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సతీమణి మల్లు నందిని ముఖ్యఅతిథిగా విచ్చేసి అమ్మవారికి ప్రత్యేక పూజలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య 11వ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షురాలు కోమెరా సుగుణ కాంగ్రెస్ నాయకులు సయ్యద్ ఫరీద్ ఖాద్రి నాయకులు వాసు తేజ పద్మ మల్లేశ్వరి స్వర్ణ వసంత కవిత కాకరకాయల కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

# విద్య ప్రాథమిక అంశంగా ప్రజా ప్రభుత్వం పటిష్ట చర్యలు.....

**-రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు**

**-ఆదర్శంగా రఘునాథపాలెం మండలంగా తీర్చిదిద్దుతున్నాం**

**-పిల్లలు చెడు అలవాట్లకు బానిస కాకుండా జాగ్రత్త పాటించాలి**

**-మంచుకొండ లిఫ్ట్ పనులు త్వరలో ప్రారంభం**

**-రఘునాథపాలెం మండలం జింకల తండా వద్ద యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ విద్యా సంస్థల పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల**

**ఖమ్మం (సూర్య బ్యూరో):**
విద్య ప్రాధాన్యత అంశంగా ప్రజా ప్రభుత్వం పాలన సాగిస్తుందని, పేద ప్రజలకు ప్రపంచంతో పోటీపడే విద్య అందే దిశగా పటిష్ట చర్యలు తీసుకుంటామని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు.శు క్రవారం మంత్రి, రఘునాథపాలెం మండలం జింకలతండా వద్ద యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ విద్యా సంస్థల పనులకు, ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ లతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ, సమాజానికి కావలసిన అత్యంత ప్రాధాన్యత అంశం విద్య అని, ముఖ్యమంత్రి పదవిలో వచ్చిన దగ్గర నుంచి గత 20, 30 సంవత్సరాలుగా ప్రభుత్వాలు విద్యపై ఆశించిన స్థాయిలో శ్రద్ధ పెట్టకపోవడం వల్ల మన విద్యార్థులు ప్రపంచంతో పోటీ పడలేకపోతున్నారని ఆలోచించి, ప్రపంచంతో పోటీ పడే విధంగా నైపుణ్యం కలిగిన ఉపాధ్యాయులతో విద్యార్థులకు విద్యాబోధన అందించేందుకు కృషి చేస్తున్నారని తెలిపారు.మానవజాతి పురోగతికి అవసరమైన విద్య, వైద్యం పకడ్బందీగా ఉండటం చాలా అవసరమని, దీనిని గమనించిన రాష్ట్ర ముఖ్యమంత్రి విద్య, వైద్య రంగాలకు అధిక ప్రాధాన్యత కల్పించారని అన్నారు. అభివృద్ధి పరంగా మన దేశం కంటే చాలా దేశాలు ముందు ఉన్నాయని, వాటితో పోటీ పడాలంటే మన విద్యార్థులకు మంచి శిక్షణ కావాలని, అందులో భాగంగా ఇంటిగ్రేటెడ్ విద్యా సంస్థల రూపకల్పన చేశామని అన్నారు.గతంలో ఏర్పాటు చేసిన గురుకుల పాఠశాలల్లో అరకొర వసతులతో పిల్లలు ఇబ్బంది పడ్డారని, ఆ పరిస్థితి మరోసారి రావద్దని ఒక్కొక్క పాఠశాలకు 300 నుంచి 350 కోట్లు ఖర్చు చేసి ఇంటిగ్రేటెడ్ విద్యా సంస్థలను నిర్మిస్తున్నామని అన్నారు. ఈ భవన నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ కు సూచించారు.మంచి భారతదేశ పౌరులు ఎలా ఉండాలని చాటే విధంగా తయారు చేసే స్వామి నారాయణ ట్రస్ట్ కంటే మిన్నగా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ పిల్లలను తయారు చేయాలనే లక్ష్యంతో పని చేస్తున్నామని అన్నారు. రాష్ట్రానికి ఆదర్శంగా రఘునాథ పాలెం మండలాన్ని తీర్చిదిద్దుతున్నామని మంత్రి అన్నారు. మండలంలో ప్రభుత్వ భూములు మార్క్ చేసి పెట్టుకోవాలని, ఇస్కాన్ పాఠశాల, కిచెన్, కృష్ణ దేవాలయం ఏర్పాటు అవుతాయని మంత్రి కలెక్టర్ కు తెలిపారు. స్వామి నారాయణ, సమీకృత విద్యాలయాలు, మెడికల్ కాలేజీలు రఘునాథపాలెం మండలంలో ఏర్పాటు అయ్యాయని, ఇస్కాన్ సంస్థ కూడా ఈ మండలానికి వచ్చే దిశగా ప్రయత్నం చేస్తున్నామని అన్నారు. మన పిల్లలు చిన్న వయసులోనే గంజాయి డ్రగ్స్ వంటి మాదక ద్రవ్యాలకు అలవాటు అవుతున్నారని, పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులు ఎప్పుడు పిల్లలను కనిపెట్టుకొని ఉండాలని అన్నారు. డ్రగ్స్, గంజాయిపై మరింత దృష్టి పెట్టాలని, వీటిని ఉక్కుపాదంతో అణిచివేయాలని అన్నారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ మన పిల్లలు భవిష్యత్తు కోసం 5 వేల కోట్లు ప్రభుత్వం కేటాయించిందని అన్నారు. బుగ్గ వాగు నీళ్ళ ఈ మండలానికి తేవడానికి కాలువల కొరకు భూములు ఇస్తే తీసుకొని వస్తానని, లేని పక్షంలో సాగర్ లిఫ్ట్ ద్వారా ఈ మండలానికి నీళ్ళు తెస్తానని అన్నారు. మంచుకొండ లిఫ్ట్ ఇరిగేషన్ పనులు త్వరలో ప్రారంభించి వేగవంతంగా పూర్తి చేస్తామని అన్నారు. వైద్య కళాశాలలో భూమి కోల్పోయిన రైతులకు అవసరమైన సౌకర్యాలు కల్పించి పూర్తిగా ఆదుకోవడం జరుగుతుందని అన్నారు. భవిష్యత్తులో 3 పంటలు పండే ప్రాంతంగా రఘునాథపాలెం ఎదగాలని అన్నారు. మన రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ రైతులకు ఇచ్చిన హామీ మేరకు 2 లక్షల రుణమాఫీ క్రింద 18 వేల కోట్లు రుణ మాఫీ చేశామని మంత్రి తెలిపారు. 2 లక్షల పైన ఉన్న రుణాలు ఉన్న రైతులకు షెడ్యూల్ ప్రకటించి రుణమాఫీ పూర్తి చేస్తామని అన్నారు. సన్నాలు పండించే రైతులకు క్వింటాల్ కు 500 రూపాయల బోనస్ ప్రకటించామని అన్నారు. రైతుల పంటలకు కూడా పంటల బీమా ప్రీమియం ప్రభుత్వమే చెల్లిస్తుందని మంత్రి తెలిపారు.











రుణమాఫీ పథకం తర్వాత రైతు భరోసా పథకం అమలు అవుతుందని అన్నారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, జిల్లాకు, రాష్ట్రానికి ఈ రోజు చారిత్రాత్మక రోజు అవుతుందని, అనేక ప్రాంతాలలో ప్రజలకు అనేక ఆకాంక్షలు ఉంటాయని, కానీ ప్రతి ఒక్కరికి తమ పిల్లలకు మంచి విద్య నాణ్యమైన విద్య అందాలని ఆశిస్తారని, అది అందించేందుకు ఇంటిగ్రేటెడ్ విద్యా సంస్థలు దోహద పడతాయని కలెక్టర్ తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ అన్ని వర్గాలకు కలిపి నాణ్యమైన విద్య అందించేందుకు అద్భుతమైన మౌళిక వసతులు, క్రీడా వసతులు, మంచి పౌష్టికాహారం అందించే దిశగా కృషి చేస్తామని అన్నారు. మంత్రి ఆదేశాల మేరకు సంవత్సర కాలంలో సివిల్ పనులు నాణ్యతతో పూర్తిచేసి విద్యార్థులకు వేగవంతంగా అందుబాటులోకి తీసుకొని వస్తామని అన్నారు. కార్యక్రమంలో ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ మాట్లాడుతూ, ఇంటిగ్రేటెడ్ విద్యా సంస్థల ద్వారా అన్ని కులాలు, మతాల వారు కలిసి ఒకేచోట చదువుకునే అవకాశం లభిస్తుందని అన్నారు. దీని వల్ల అందరూ సామరస్యంగా బాగా చదివే అవకాశం ఉందని, దీని వల్ల ప్రతి వర్గానికి లాభం చేకూరుతుందని, సమీకృత రెసిడెన్షియల్ విద్యాసంస్థలు నిర్మిస్తున్నందుకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, నగర డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహారా, జిల్లా విద్యాధికారి సోమశేఖరశర్మ, ఆర్ అండ్ బి ఎస్ఇ హేమలత, నగర కార్పొరేటర్ కమర్తపు మురళి, అధికారులు, ప్రజాప్రతినిధులు, పాల్గొన్నారు.

# జీళ్ళచెరువులో ఒకే కుటుంబంలో ముగ్గురికి ఉద్యోగాలు

**-అక్కా చెల్లెలను సన్మానించి అభినందించిన రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**



**కూసుమంచి, సూర్య మేజర్ న్యూస్ అక్టోబర్ 11:** డీఎస్సీ లో ఉద్యోగం పొందిన జీళ్ళచెరువు గ్రామానికి చెందిన మండవ హరికృష్ణ కుమార్తె ప్రియాంక, అలాగే కానిస్టేబుల్ ఉద్యోగం పొందిన రెండవ కుమార్తే ఉదయశ్రీ లను రాష్ట్ర రెవెన్యూ హౌసింగ్ శాఖ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఘనంగా సన్మానించి, అభినందించారు. డీఎస్సీ లో 11వ ర్యాంక్ సాధించి ఉపాధ్యాయ ఉద్యోగం సాధించిన మండవ ప్రియాంక గత రెండు రోజుల క్రితం హైదరాబాద్ లో నియామక పత్రాన్ని అందించారు. కాగా శుక్రవారం కూసుమంచి క్యాంప్ కార్యాలయం కు వచ్చిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ని ప్రియాంక, కొత్తగూడెం లో కానిస్టేబుల్ గా పని చేస్తున్న ఆమె సోదరి ఉదయశ్రీ కాంగ్రెస్ పార్టీ నాయకులతో మంత్రిని కలిసి మాట్లాడారు. తండ్రి మండవ హరికృష్ణ ఫారెస్ట్ లో ఉద్యోగం చేస్తుండగా, పెద్ద కుమార్తె ప్రియాంక డీఎస్సీలో ఉపాధ్యాయ పోస్ట్ కు ఎంపికైయ్యారు. ఆమె సోదరి కానిస్టేబుల్ గా పని చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ నాయకులు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. దీంతో స్పందించిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వారిని అభినందించారు. స్వీట్ నోట్లో పెట్టి, శాలువాలు కప్పి ఇంట్లో ముగ్గురు ఉద్యోగం పొందడం సంతోషకరమని మంత్రి ఆనందం వ్యక్తం చేశారు. అలాగే ఖమ్మం క్యాంప్ కార్యాలయ ఇంచార్జ్ తుంబురు దయాకర్ రెడ్డి, కూసుమంచి క్యాంప్ కార్యాలయ ఇంచార్జ్ బీంరెడ్డి శ్రీనివాసరెడ్డి ఉద్యోగులను అభినందించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ మొక్క ఉపేందర్, కాంగ్రెస్ నాయకులు పెండ్ర అంజయ్య, మాజీ ఎంపీటీసీ మాదాసు ఉపేందర్, ఇంటూరి పుల్లయ్య, చిలకబత్తిని రామారావు, గోపి సింహాద్రి తదితరులు హాజరైయ్యారు.

# శ్రీ పెద్దమ్మ తల్లి ఆలయంలో మహా అన్నదాన..





**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**
సింగరేణి(కారేపల్లి అక్టోబర్ 11) సింగరేణి గ్రామ పంచాయతీలో పెద్దమ్మ తల్లి ఆలయంలో శుక్ర వారం దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బెల్ కంపెనీ రవి సహకారంతో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు .ఈ కార్యక్రమానికి ముఖ్య అతి థిగా కారేపల్లి ఎస్సై రాజారామ్ హాజరై అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ అన్నదాన కార్యక్రమంలో భక్తులు వందలాదిగా అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు..ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల, జిల్లా నాయకులు ఇమ్మడి తిరుపతి,రామ్మూర్తి నాయక్, డాక్టర్ శ్రీనివాస్, దుగ్గినేని శ్రీనివాసరావు, సంతోష్,మాజీ ఎంపీటీసీ ఇమ్మడి రమాదేవి ఆలయ అధ్యక్షులు కమిటీ వారు తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ ప్రమాణాలతో విద్యార్థులకు విద్యా బోధన...

**-రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌరసంబంధాల, గృహ నిర్మాణ శాఖల మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**

**-657 కోట్లతో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో మౌళిక వసతుల కల్పన**

**-క్రీడలను ప్రోత్సహించేలా విద్యార్థులకు అవసరమైన సదుపాయాలు కల్పన**

**-విద్యతో పాటు నైపుణ్యాల పెంపుదలకు ప్రాధాన్యత**

**-ఖమ్మం రూరల్ మండలం పొన్నేకల్ వద్ద యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి పొంగులేటి**







**ఖమ్మం (సూర్య బ్యూరో):**

జిల్లాలోని బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు అంతర్జాతీయ ప్రమాణాలతో విద్యను అందించేందుకు ప్రభుత్వం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలను నిర్మిస్తుందని రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌరసంబంధాల, గృహ నిర్మాణ శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం మంత్రి, ఖమ్మం రూరల్ మండలం పొన్నెకల్ వద్ద చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల పనులకు ఖమ్మం ఎంపీ రామసహాయం రఘు రాంరెడ్డి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ లతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి నాయకత్వంలో శుక్రవారం రాష్ట్ర వ్యాప్తంగా 28 ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ లకు శంకుస్థాపనలు చేసుకుం టున్నామని, పాలేరు నియోజకవర్గంలో ముందుగా నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయడం సంతోషంగా ఉందని అన్నారు. విద్యా, వైద్యం పట్ల ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని అన్నారు. విద్య పట్ల గడిచిన 10 నెలల కాలంలో పేదలకు మంచి చేయాలని ఉద్దేశంతో చేసిన పనిని గమనించాలని అన్నారు. 657 కోట్లు ఖర్చు చేసి అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో మౌళిక వసతుల కల్పన చేశామని అన్నారు. గడిచిన 10 ఏళ్ళలో పెండింగ్ లో ఉన్న 22 వేల టీచర్ల పదోన్నతులు, 34 వేల టీచర్ల బదిలీల ప్రక్రియ పారదర్శకంగా పూర్తి చేశామని, మెగా డీఎస్సీ ద్వారా 11 వేల 6 పోస్టులు రికార్డు సమయంలో భర్తీ చేశామని అన్నారు. పేద ప్రజల పిల్లలు కూడా అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన విద్య అందుకునే దిశగా 125 నుంచి 150 కోట్లు ఖర్చు చేసి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలను నిర్మిస్తున్నామని, నేడు మొదటి విడతలో 28 పాఠశాలలకు శంకుస్థాపన చేస్తున్నామని , భవిష్యత్తులో ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో ఇటువంటి పాఠశాలల నిర్మాణం జరుగుతుందని అన్నారు. విద్యతో పాటు క్రీడలను ప్రోత్సహించేలా విద్యార్థులకు అవసరమైన సదుపాయాలను ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల్లో కల్పించడం జరుగుతుందని అన్నారు. 25 ఎకరాల విస్తీర్ణం లో క్రికెట్, ఫుట్ బాల్, బాస్కెట్ బాల్, టెన్నిస్ వంటి క్రీడలు ఆడేందుకు వీలుగా అవసరమైన మైదానాలు, కోర్టులు ఏర్పాటు చేస్తామని అన్నారు. సుమారు 2750 నుంచి 3 వేల మంది విద్యార్థులు ఉండే విధంగా వసతి సౌకర్యాలు కల్పిస్తున్నామని అన్నారు. ప్రైవేటు పాఠశాలల్లో ఉన్న వసతుల కంటే 100 రెట్లు మెరుగ్గా మన ఇంటిగ్రేటెడ్ విద్యా సంస్థలో ఉంటాయని, ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ విద్య పట్ల ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధితో ఈ కార్యక్రమాన్ని చేపట్టామని తెలిపారు. విద్యతో పాటు యువతకు అభిరుచి ఉన్న రంగాలలో అవసరమైన నైపు ణ్యాలను అందించేం దుకు యంగ్ ఇం డియా స్కిల్ యుని వర్సిటీ ప్రముఖ పారిశ్రామికవేత్త ఆనంద్ మహేంద్ర చైర్మన్ గా ఏర్పాటు చేసిందని, దీని భవన నిర్మాణ పనులకు ముఖ్యమంత్రి ఫోర్త్ సిటీ లో శంకుస్థాపన చేశారని, ఇంటిగ్రేటెడ్ విద్యా సంస్థలలో కూడా శిక్షణ కేంద్రం ఏర్పాటు చేస్తా మని తెలిపారు. రాష్ట్ర ంలో ఉన్న 65 ప్రభుత్వ ఐటిఐ లను టాటా కంపెనీ తో టై అప్ చేసి ప్రభుత్వ వాటా 300 కోట్ల, ప్రైవేట్ రంగం నుంచి 2400 పైగా కోట్లు కేటాయించి వాటిని అడ్వాన్స్ ట్రైనింగ్ కేంద్రాలుగా తీర్చిదిద్దు తున్నామని, వీటిలో శిక్షణ తర్వాత విద్యార్థులకు నేరుగా టాటా, అపోలో వంటి ప్రముఖ ప్రైవేటు సంస్థల్లో ఉద్యోగాలు లభించేలా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు .కార్యక్రమంలో ఖమ్మం ఎంపీ రామసహాయం రఘు రాంరెడ్డి మాట్లాడుతూ, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల వంటి సౌకర్యం ప్రపంచంలో ఎక్కడా లేదని, ఇది చాలా ప్రత్యేకమైందని ఎస్సి, ఎస్టీ, బీసి, మైనారిటీ వర్గాల పిల్లలు ఒకే చోట చదువుకునేందుకు అవసరమైన సౌకర్యాలతో ప్రభుత్వం దీన్ని నిర్మిస్తుందని అన్నారు. జాతీయ విద్యా కమిషన్ నూతన పాలసీ ప్రకారం క్లాస్ రూమ్ సైజు, ల్యాబ్ సైజ్ పాటిస్తూ భవన నిర్మాణాలు జరిగేలా చూడాలని ఎంపీ కలెక్టర్ కు సూచించారు. విద్యార్థులు చాలా మంది ఖమ్మం, వరంగల్, ఆదిలాబాద్ నుంచి హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ కు చదువుక ునేందుకు వస్తారని, ఇటువంటి పాఠశాలను నిర్మించడం ద్వారా ఆ అవసరం రాదని అన్నారు. మనం నిర్మించే పాఠశాలలో ఇతర రాష్ట్రాలకు ఆదర్శవంతం కావాలని ఎంపీ ఆకాంక్షించారు. జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, ఖమ్మం జిల్లాకు ఈ రోజు చారిత్రాత్మక రోజు అవుతుందని, ఏ కులం, ఏ వర్గం వారైనా మన పిల్లలకు మంచి విద్యను అందించాలని కోరుకుం టామని, అదే ఆలోచనతో ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ అన్ని వర్గాల వారికి రెసిడెన్షియల్ సౌకర్యాలు ఒకే చోట కల్పిస్తూ నాణ్యమైన విద్య అందించేందుకు అద్భుతమైన మౌళిక వసతులతో సౌకర ్యవంతమైన భవనాలు నిర్మిస్తుందని అన్నారు. యంగ్ ఇండియా ఇంటి్ర గేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల ద్వారా 3 వేలకు పైగా విద్యార్థులు విద్య అభ్యసిస్తారని తెలిపారు. మంత్రి ఆదేశాల మేరకు సివిల్ పనులు నాణ్యతతో పూర్తిచేసి విద్యార్థులకు వేగవంతంగా అందుబాటులోకి తీసుకొని వస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో శిక్షణ సహాయ కలెక్టర్ మ్రేనాల్ శ్రేష్ఠ, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, డిఆర్డీవో సన్యాసయ్య, జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖరశర్మ, ఆర్ అండ్ బి ఎస్ఇ హేమలత, జిల్లా సాంఘీక సంక్షేమ అధికారి కె. సత్యనారాయణ, ఖమ్మం ఆర్డీవో జి. గణేష్, మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ హరినాథ్ బాబు, ఖమ్మం రూరల్ మండలం తహాశీల్దార్ రాంప్రసాద్, అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.













## టి యు సి ఐ లోఐ ఎఫ్ టి యు విలీన సభను జయప్రదం చేయండి

### - కల్లూరులో పోస్టల్ ఆవిష్కరణ



కల్లూరు సూర్య మేజర్ న్యూస్ అక్టోబర్ 11 : పట్టణం లో ఐ ఎఫ్ టి యు ఖమ్మం జిల్లా నాయకులు కె పుల్లారావు మాట్లాడుతూ భారతదేశంలో 14 రాష్ట్రాల్లో సంఘటిత అసంఘటిత రంగాల్లో పనిచేస్తున్న టి యు సి టి యు సి ఐ టి యు సి ఐ విలీనం అవుతున్నది. ఈ సందర్భంగా ఈ నెల 20వ తారీఖున హైదరాబాద్లో గల సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సభ జరుగుతున్నది. ఈ సభకు ప్రజలు ప్రజాస్వామ్యవాదులు సంఘటిత, అసంఘటిత కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయగలరని కోరుతున్నాము. ఈ కార్యక్రమంలో హమాలీ సంఘం నాయకులు బి సత్యం, యేసు, వెంకటి, టి. రాంబాబు, బి రామకృష్ణ, ఆర్. వెంకటేశ్వరరావు, గోపాలస్వామి, టీ పుల్లారావు, వీరభద్రం, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారుల ఫోరం స్టేట్ స్టీరింగ్ కమిటీ చైర్మన్ గా రెండోసారి డాక్టర్ కే.వి కృష్ణారావు నియామకం



ఖమ్మం,సూర్య (మేజర్ న్యూస్): తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఉమ్మడి ఖమ్మం జిల్లా చైర్మన్ గా డాక్టర్ కే.వి కృష్ణారావు గత ఆరు సంవత్సరాల నుండి తమ వంతు బాధ్యతలను నిర్వహిస్తూ గత సార్వత్రిక ఎన్నికల్లో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం స్టేట్ స్టీరింగ్ కమిటీ చైర్మన్ బాధ్యతలు తీసుకుని కాంగ్రెస్ ప్రభుత్వం రావాలనే నినాదంతో తెలంగాణ ఉద్యమకా రులను భాగస్వాములు చేసి ప్రభుత్వం ఏర్పాటు లో సమర్థవంతంగా పని చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటులో డాక్టర్ కే.వి కృష్ణారావు చేసిన కృషి నీ గ్రహించి రెండోసారి కూడా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం స్టేట్ స్టీరింగ్ కమిటీ చైర్మన్ పదవిని ఏకగ్రీవంగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర చైర్మన్ చీమ శ్రీనివాస్ ప్రకటించారు . ఈ సందర్భంగా డాక్టర్ కే.వి కృష్ణారావు మాట్లాడుతూ ఉద్యమకారులందరిని కలుపుకొని పోయి తెలంగాణ ఉద్యమకారుల హక్కుల కొరకై పోరాడి ఉద్యమాన్ని మరింత బలోపేతం చేయడానికి తమ వంతు కృషి చేస్తానన్నారు . తమపై నమ్మకంతో మరోసారి ఈ బాధ్యత అప్పజెప్పినందుకు రాష్ట్ర చైర్మన్ చీమ శ్రీనివాస్ కు రాష్ట్ర కమిటీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు .

## మండలంలో ఐద్వా ఆధ్వర్యంలో బతుకమ్మ సంబురాలు

### -మాణికరం మహిళలకు బతుకమ్మ బహుమతులు



సింగరేణి సూర్య మేజర్ న్యూస్

సింగరేణి(కారేపల్లి అక్టోబర్11)మండల పరిధి లోని మాణిక్యారంలో ఐద్వా ఆధ్వర్యంలో బతుకమ్మ ముగింపు(సద్దుల బతుకమ్మ) సంబురాలు సందడిగా సాగాయి. తీరొక్కపూలతో బతుకమ్మ అలంకరించిన మహిళలు మేళతాళ్లాలతో ఊరేగింపుగా నడిచారు. ప్రధాన సెంటర్లో బతుకమ్మలను ఉంచి వాటి చుట్టు మహళలు కొలటా నృత్యాలు, ఆట పాటలతో అలరించారు. ఈసందర్భంగా బతుకమ్మ సంబురాలలో పాలుపంచుకున్న మహిళలకు ఐద్వా మండల కార్యదర్శి కొండబోయిన ఉమావతి సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వంరావులు బహుమతులు అందజేశారు. ఆడ పిల్లను బతుకనిద్దాం.. చదువుకోనిద్దాం అనే నినాదాంతో ఐద్వా బతుకమ్మ సంబు రాలను జరుపుతుందన్నారు. ఈకార్యక్రమంలో ఐద్వా గ్రామఅధ్యక్షకార్యదర్శులు అజ్మీర జ్యోతి, పోతర్ల సునిత,నాయకురాళ్లు మేకల స్వరూప,బూసరాజు నాగమణి,నున్నా రమాదేవి,వడ్డూరి వాణి,గోసుల ఉషా, భవాని,సింధు,రమ్య, ప్రమీల,రమణ, వీరలక్ష్మ, రాజమ్మ తదితరులు పాల్గొన్నారు.

## 21వ డివిజన్ పార్శీ బంధంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్



ఖమ్మం,సూర్య (మేజర్ న్యూస్): వరసిద్ధి వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో 21వ డివిజన్ పార్శి బంధం లో బతకమ్మ సంబరాలు, దేవి నవరాత్రుల ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. శుక్రవారం నాడు మహార్నవమి సందర్భంగా పెద్ద ఎత్తున మహా అన్నదానం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఖమ్మం జిల్లా డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అంతకుముందు ఉత్సవ కమిటీ అధ్యక్షులు బిజెపి వన్ టౌన్ అధ్యక్షులు పిల్లలమర్రి వెంకట్, మారం శ్రీకాంత్, మంద నరేష్, మాణిక్యాల విప్లవ్, కటకం శ్రీనివాసరావు మల్లి బాబు యాదవ్ కు ఘన స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ, దేవీ నవరాత్రులు, వినాయక ఉత్సవ కార్యక్రమములు హిందువుల ఐక్యతను, ఎప్పటికప్పుడు గుర్తు చేయడానికి దోహదపడుతుందని, అమ్మవారి దయవల్ల ప్రతి ఇంటిలో సుఖ సంతోషాలు వర్థిల్లాలని కోరుకుంటున్నాని తెలిపారు. గత 22 సంవత్సరాలుగా పార్శీ బంధంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు జరుపుతున్నామని, తొలిసారి దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలు జరుపుకుంటున్నామని, ఇలాంటి కార్యక్రమాల వల్ల సనాతన హిందూ ధర్మం సంరక్షించ పడుతుందని ఈ కార్యక్రమాలకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుకుంటున్నామని పిల్లలమర్రి వెంకట్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఉదారపు సాయి, ఉదారపు వీరభద్రం, ఉదా రపు ఉపేందర్, వెంకటరమణ వంశీ, దాసరి ఉదయ్, మాటేటి రాము, ఉదారపు బాల వెంకట్, నాగరాజు, కిషోర్, ఉప్పలయ్య, మిరియాల పరశురాం, గుగ్గిళ్ళ వెంకటాచారి, శీలం నాగరాజు, , బద్దల వీరబాబు, బంది చోడు నరేష్ , శీలం పుల్లయ్య ఉత్సవ కమిటీ సభ్యులు పెద్దలు భక్తులు తదితరులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## పోస్ట్ మెట్రిక్ ఉపకార వేతనాల దరఖాస్తుకు కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం ఆధార్ సీడెడ్ బ్యాంక్ అకౌంట్ కలిగి ఉండాలి

### -పోస్ట్ ఆఫీస్ లో ఇండియా పోస్ట్స్ పేమెంట్స్ బ్యాంక్స్ అనే కొత్త బ్యాంకింగ్ సౌకర్యం

### -షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు కస్తాలసత్యనారాయణ



ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్): 2024-25 విద్యా సంవత్సరమునకు గాను ఖమ్మం జిల్లాలోని అర్హులైన ఎస్సీ విద్యార్థినీ, విద్యార్థులు ప్రీ మెట్రిక్, పోస్ట్ మెట్రిక్ ఉపకార వేతనమలు నమోదు చేసుకొనుటకు కేంద్ర ప్రభుత్వ నూతన మార్గదర్శకాల ప్రకారం విద్యార్థి "ఆధార్ సీడెడ్ బ్యాంక్ ఎకౌంట్" కలిగి ఉండాలని షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఉప సంచాలకులు కస్తాల సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు.

భారతీయ తపాలా శాఖ వారు " ఇండియా పోస్ట్స్ పేమెంట్స్ బ్యాంక్ " అనే కొత్త బ్యాంకింగ్ సౌకర్యం ప్రవేశపెట్టారని,విద్యార్థినీ, విద్యార్థులు ఐ.పి.పి.బి ద్వారా సేవింగ్స్ ఖాతాను అతి తక్కువ ఖర్చురూ. 149 (జీ.ఎస్టీ) తో కలిపి కనీస బ్యాలెన్స్ నిర్వహణ లేకుండా తెరవవచ్చు అని ఇట్టి ఖాతాను తెరవడానికి ఫోటోగ్రాఫ్స్ అవసరం లేదని,పోస్ట్ మాన్ లేదా గ్రామీణ డాక్ సేవక్స్ వారు మొబైల్ డివైస్ సహాయంతో ఆధార్ బయో మెట్రిక్ అతేంటికేషన్ ద్వారా ఖాతా తెరుస్తారని తెలిపారు.-పోస్ట్ ఆఫీస్ బ్యాంక్ ఎకౌంట్ తెరవడం ద్వారా పొందే ప్రయోజనాలు :క్యూఆర్ కార్డు : బయో మెట్రిక్ అతేంటికేషన్. ఆధార్ ఎనబుల్ పేమెంట్ సిస్టమ్ (ఏఈపి.ఎస్) ద్వారా రాష్ట్ర ప్రభుత్వం అమౌంట్ పంపిణీ చేయవచ్చు. **డోర్ స్టెప్ బ్యాంకింగ్**:పి. ఎఫ్.ఎం. ఎస్, ఏ.బి.పి. అండ్ డిజిటలైజేషన్, ఎనేబిలింగ్ ఆఫ్ ఈకో సిస్టమ్ విత్ పెమెంట్స్ అండ్ సెట్టిల్మెంట్స్ సిస్టమ్స్ నెఫ్ట్,ఆర్.టి.జీ.ఎస్, యు.పి. ఐ, ఐ.ఎం.పి. ఎస్,బి.బి.పి.ఎస్ సౌకర్యం కలదు. అర్హులైన ఎస్సీ విద్యార్థినీ, విద్యార్థులు ప్రీ మెట్రిక్, పోస్ట్ మెట్రిక్ ఉపకార వేతనములు పొందడానికి పోస్ట్ ఆఫీస్ బ్యాంక్స్ నుండి ఆధార్ సీడెడ్ ఎకౌంట్ ను తెరవాలని తెలిపారు

## తల్లి జ్ఞాపకార్థం కుటుంబ సభ్యుల ఔదార్యం

### -సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టటం సంతోషం

### -మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు



నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్

మండలం లోని అమ్మగూడెం గ్రామంలో దసరా పర్వదిన సందర్భంగా ఊరంతా పంచదార పంపిణీ చేశారు. గ్రామానికి చెందిన అడపాల వెంకమ్మ జ్ఞాపకార్థం దసరా పండుగ సందర్భంగా వారి కుటుంబ సభ్యులు పంచదార పంపిణీ చేపట్టారు. గ్రామంలోని ప్రతీ ఇంటికి రెండు కిలోల చొప్పున పంచదార ను అందించారు. ఈ కార్యక్రమం ను నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ సీతారాములు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తల్లి జ్ఞాపకార్థం కుటుంబ సభ్యులు ఇలాంటి సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టటం సంతోషం అన్నారు. మరెన్నో సేవా కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. కుటుంబ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రచ్చా నరసింహారావు,కాంగ్రెస్ పార్టీ నాయకులు వజ్జా శ్రీనివాసరావు,అడపాల రామారావు,వాసంశెటి వేణు,బహ్మం,కోటయ్య, నరసింహారావు,నరసయ్య, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యకు సురేష్ ప్రోత్సాహం అభినందనీయం

## -అడిషనల్ ఎస్పీ నరేష్ కుమార్







**వైరాసూర్యమేజర్ న్యూస్ః-**

అమెరికాలో ఉంటూ బీద విద్యార్థులకు ఉన్నత చదువులకు లక్షలాది రూపాయలు సహాయం చేస్తూ వారికి ఆసరాగా నిలుస్తూ, విద్యార్థులకు కొండబోలు సురేష్ అందిస్తున్న ప్రోత్సాహం అభినందనీయం అని ఖమ్మం అడిషనల్ పోలీస్ సూపరిండెంట్ ఎ .నరేష్ కుమార్ పేర్కొన్నారు వైరా గుట్ట బడి పాఠశాలలో ఉపాధ్యాయులు జీ.వి సూర్యప్రకాశరావు అధ్యక్షతన, వైరా పరిసర గ్రామాల నుండి ఎంబిబిఎస్ లో సీటు సాధించి ఇంజనీరింగ్ విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు ఆర్థిక ప్రోత్సాహం అందజేసే "ప్రోత్సాహక సభలో" ఆయన మాట్లాడుతూ విద్య మానవునికి గొప్ప ఆయుధం అని, సామాన్యుడిని అసమాన్యుడు,మహనీయుడిగా మార్చేది విద్య అని ఆ విద్య పొందడం పేదవారికి కష్టమవుతున్న సందర్భంలో అలాంటి బీద విద్యార్థులను గుర్తించి వీరికి ఆసరాగా నిలుస్తున్న కొండబోలు సురేష్ గారు, వారి అక్కగారు కొండబోలు లలితగారు అందిస్తున్న ప్రోత్సాహం అద్వితీయం అని వారి సహాయంతో విద్యార్థినులు ఎదగాలని కోరారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎన్ఆర్ఐ ఫౌండేషన్ బాధ్యులు బాబు బయ్యన గారు మాట్లాడుతూ, కొండబోలు సురేష్ గారు మాతృదేశంలోనే కాక అమెరికాలో కూడా బీద విద్యార్థులకు ఉదారంగా సహాయం చేస్తారని ఎంబిబిఎస్ లో సీటు సాధించిన దిద్దుపూడి గ్రామానికి చెందిన శ్రీహర్షితకు ఈ సంవత్సరం బట్టల కు 5వేలు ఇచ్చి ప్రతి సంవత్సరం అవసరాన్ని బట్టి అయ్యే ఖర్చులను(సుమారుగా 90వేలును) కొండబోలు లలిత గారు అందజేస్తాననడం అలాగే సత్తుపల్లికి చెందిన ఎస్టీ విద్యార్థిని శివభార్గవి మెడిసిన్ చదువు కోసం కొండబోలు లలిత గారు ఆర్థిక సహాయం రూ"(35000/) గొప్ప విషయం అని బాసరలో చదువుతున్న కేజీ సిరిపురంకు చెందిన కొండూరి శివసాయి కి 15 వేలు, గొల్లపూడికి చెందిన షేక్ చాంధినీకు పది వేలు, ఇంజనీరింగ్ చదువుతున్న యం. ప్రణయకు 5వేలు ,నాగలక్ష్మి కి 5 వేలు సురేష్ గారు ఆర్థిక సహాయం అందజేయడం అభినందనీయం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైరా మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్ ,వైస్ చైర్మన్ సీతారాములు ,మార్కెడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, మాజీ ఎంపీపీ కట్టా కృష్ణార్జున్ రావు ,లయన్స్ క్లబ్ గవర్నర్ కాపా మురళీ కృష్ణ,లయన్స్ క్లబ్ వైరా బాధ్యులు వెంకటేశ్వరరావు, గ్రే ట్ విజన్ బాధ్యులు తోటకూర శ్రీకాంత్,ఉపాధ్యాయ సంఘనేతలు దొడ్డా వరప్రసాద్, పెనుగొండ ఉపేంద్రరావు,పాలపర్తి భాస్కరరావు, పాటి రామచంద్రరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసా చారి,విశ్రాంత ఉపాధ్యాయులు నాగబత్తిని భాస్కరరావు, తదితర్లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్మికులకు బట్టలు పంపిణీ సన్మాన కార్యక్రమం





**ఖమ్మం ,సూర్య మేజర్ న్యూస్ అక్టోబర్ 11ః**

లి35వ డివిజన్లో గరికపాటి వెంకట్రావు మరియు కార్పొరేటర్ యల్లంపల్లి వెంకట్రావు ఆధ్వర్యంలో ఇటీవల జరిగిన వరదల్లో కష్టపడి పని చేసిన మున్సిపల్ కార్మికులకు సన్మానం చేసి దసరా పండగ సందర్భంగా బట్టలు పెట్టడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ వరదలు వచ్చిన సందర్భంగా డివిజన్ మొత్తం లొ ప్రతి ఇంట్లో నుండి బురద తొలగించడానికి మున్సిపాలిటీ కార్మికులు చాలా శ్రమించి త్వరగా త్వరగా ఇంట్లోకి చేరిన బురదను మొత్తం తొలగించడంలో మున్సిపల్ కార్మికుల పాత్ర ఎంతో అభినందనీయమని ఈ సందర్భంగా అన్నారు అదేవిధంగా భవిష్యత్తులో కూడా ఎలాంటి అవసరం ఉన్న డివిజన్ ప్రజలకు అలాగే సహకరించాలని ఈ సందర్భంగా వారు కోరారు. ఈ కార్యక్రమంలో తమ్మినేని రంగారావు నల్లమల్ల శ్రీను చలుమూరు శ్రీను బాలిని శీను వల్లూరు పల్లి వెంకటరెడ్డి చిట్టూరి బాబు నల్లమల్ల గోపి తోట ఉపేందర్ అయితే గాని కృష్ణ పులుసు సత్యం మరియు యూత్ కమిటీ సభ్యులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఘనంగా బతుకమ్మ వేడుకలు



**వైరాసూర్యమేజర్ న్యూస్ః**

వైరా లోని ఎన్ఎస్పి కాలనీలో నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బతుకమ్మ వేడుకలను కొత్త శారద ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు అనుగుణంగా తొమ్మిది రోజులు రకరకాల పూలతో బతుకమ్మను కొలుచుకుంటూ కలిసికట్టుగా ఒక చోట అందరూ ఒకే చోట చేరి ఆడుతూ పాడుతూ బతుకమ్మ ఆటపాటలుతో నిర్వహించమని తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి వాటి చుట్టూ తిరుగుతూ లయబద్ధంగా పాటల పాడుతూ కోలాటంతో మహిళలు పిల్లలు పెద్దలు ఉత్సాహంగా బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్నారని శారద తెలిపారు ఎన్ఎస్పి కాలనీలో గురువారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో కొత్త శారద తన్నీరు జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి(కారేపల్లి)మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షులుకి సన్మానం..



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి క్టోబర్10) మండల కేంద్రంలోని శ్రీ పెద్దమ్మ తల్లి ఆలయంలో శుక్రవారం కారేపల్లి మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు భీమవరపు శ్రీనివాసరావును బిహెచ్ఇఎల్ జనరల్ మేనేజర్ గుగులోతు రవి,రాధా దంపతులు ఘనంగా సన్మానించారు. పెద్దమ్మ తల్లి ఆలయంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న భీమవరం శ్రీనివాసరావును శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా బీహెచ్ఈఎల్ జనరల్ మేనేజర్ రవి మాట్లాడుతూ కారేపల్లి మండల ప్రెస్ క్లబ్ కు ఎన్నికై క్లబ్బులు ఏకతాటిపై నడిపిస్తూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం అహర్నిశలు కృషి చేస్తున్న భీమవరపు శ్రీనివాసరావును ఈ విధంగా సన్మానించడం గర్వంగా ఉందన్నారు. భవిష్యత్తులో ఇదేవిధంగా ఉంటూ ప్రెస్ క్లబ్ ఐక్య మతాన్ని దాటుతూ సమాజాభివృద్ధికి సమాజాభివృద్ధికి పాటుపడాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కారేపల్లి సహకార సొసైటీ చైర్మన్ దు గ్గినేని శ్రీనివాసరావు,జిల్లా కాంగ్రెస్ నాయకులు బానోత్ రామ్మూర్తి, ఇమ్మడి తిరుపతిరావు,సొసైటీ డైరెక్టర్ డేగల ఉపేందర్,సంతోష్,ఆలయ చైర్మన్ తురక నారాయణ,ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కూసుమంచి గ్రామంలో శ్రీ శ్రీ శ్రీదేవి శరన్న నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని గౌడ్ సంఘం

## -ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా మహా అన్నదానం

**ఖమ్మం ,సూర్య మేజర్ న్యూస్ అక్టోబర్ 11ః**



కూసుమంచి మండలంలోని కూసుమంచి గ్రామంలో శ్రీ శ్రీ శ్రీదేవి శరన్న నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని గౌడ్ సంఘం ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం మండపం వద్ద మహా అన్నదానం చేశారు. దీనికి కూసుమంచి ఎంపీడీఓ వేణుగోపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. తొలుత పెద్ద ఎత్తున హాజరైన మహిళలతో కుంకుమ పూజను నిర్వహించారు. సుమారు రెండువేల మందికి భోజనాలు ఏర్పాటు చేశారు, అధిక సంఖ్యలో భక్తులు హాజరయ్యారు , ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు మంద రాంబాబు గౌడ్ మంద శేఖర్ గౌడ్ మంద ప్రసాద్ గౌడ్ మంద నాగ ంలు గౌడ్ మంద నాగేశ్వరరావు గౌడ్ మంద పెద్ద వెంకన్న గౌడ్ మంద నాగరాజు గౌడ్ మంద మల్లేష్ గౌడ్ మంద నరేష్ మంద చిన్న వెంకన్న సాయి ఉదయ్ మధు మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# జాతరలో ఏర్పాట్లకు కార్యదర్శుల నియామకం



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్ రాష్ట్ర**

సింగరేణి(కారేపల్లి అక్టోబర్10)మండల పరిధిలోని ఉసిరి కాయలపల్లి శ్రీ కోటమైసమ్మ తల్లి జాతరలో ఏర్పాట్లకు 5 కార్యదర్శులను నియమిస్తూ ఎంపీడీవో రమేష్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు.గ ుట్టకింది గుంపు,పోలంపల్లి, భజ్యాతండా,రావోజీతండా,పేరుపల్లి పంచాయతీ కార్యదర్శులైన డీ.నారాయణరావు,వీ.రవికుమార్,ఎం. వెంకటేష్,ట ీ.పవన్‌కుమార్‌ల, వై.సురేష్‌లు జాతరలో వసతుల కల్పనకు ప్రత్యేక అధికారులుగా ఎంపీడీవో నియమించారు.జాతరలో భక్తులకు త్రాగునీటి సరఫరా,పారిశుధ్యం ఇతర వసతుల కల్పనకు కార్యదర్శులు నిరంతరం కృషి చేయాలని సూచించారు. జాతరలో 5 పంచాయతీలకు చెందిన ట్రాక్టర్లు,వాటర్ ట్యాంకర్లు,డ్రైవర్లు, మల్టిఫర్పస్ వర్కర్లు అందుబాటులో ఉంచుకోవాలని ఇంచార్జీలుగా నియమితులైన కార్యదర్శులకు సూచించారు.

# జిల్లా ప్రజలకు దసరా పండుగ శుభాకాంక్షలు

## -మాజీ ఎంపీ నామ



సూర్య మేజర్ న్యూస్

విజయదశమి పర్వదినం సందర్భంగా ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలకు బీఆర్యస్ పార్టీ మాజీ లోక్ సభపక్ష నేత, ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ పండుగను మన సంస్కృతి, సాంప్రదాయాల పరంగా అత్యంత ప్రత్యేకంగా భావిస్తారని చెప్పారు. దసరా పండుగ భారతీయ ఆచార వ్యవహారాల్లో మంచిపై చెడుపై విజయం సాధించిన చిరస్మరణీయ ఘట్టానికి చిహ్నంగా నిలుస్తుందన్నారు. చెడుపైన సాధించిన విజయానికి గుర్తుగా ఈ పండుగను జరుపుకోవడం ద్వారా ధర్మానికి గెలుపు ప్రతి మనిషికి స్ఫూర్తి నింపుతుందన్నారు. ఈ దసరా పండుగ సందర్భంగా జమ్మి పూజ, శమి పూజతో పాటు శుభసూచకంగా భావించే పాలపిట్టను దర్శించుకోవడం తెలంగాణ ప్రాంత ప్రత్యేకతన్నారు. పెద్దలకు సేవ చేయడం, వారి ఆశీర్వాదాలు పొందడం మన సంస్కృతి విలువలను గుర్తు చేస్తుందన్నారు. ఈ దసరా రోజున విజయాలు కలిగేలా దుర్గామాత కృపాకటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని ప్రజలు కొత్త ఆశలతో, నూతన సంకల్పాలతో ముందుకు సాగాలని ఆకాంక్షిస్తూ, అందరికీ నామ దసరా శుభాకాంక్షలు తెలిపారు.

# క్రైస్తవ హక్కుల రక్షణ సమితి జిల్లా కార్యదర్శిగా కొచ్చర్ల జోసెఫ్

కొత్తగూడెం టౌన్,సూర్య (మేజర్ న్యూస్ )-

క్రైస్తవ హక్కుల రక్షణ సమితి జిల్లా కార్యదర్శిగా కొత్తగూడెం పట్టణానికి చెందిన కొచ్చర్ల జోసెఫ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కొత్తగూడెంలో శుక్రవారం జరిగిన సమితి జిల్లా సమితి సమావేశంలో జోసెఫ్ ను ఎన్నుకున్నారు. నియామకపత్రాన్ని క్రైస్తవ హక్కుల రక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు బిషప్ డాక్టర్ జున్ను జెర్మియా చేతులమీదుగా జోసెఫ్ అందుకున్నారు. ఈ సందర్భంగా జోసెఫ్ మాట్లాడుతూ క్రైస్తవ కుటుంబాలు, ఫాస్టర్లు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారంకోసం కృషి చేస్తానని, సమస్యలు రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిస్తామని తెలిపారు. ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలు పేద క్రైస్తవ కుటుంబాలు అందించాలని కోరారు. క్రైస్తవులపై నిత్యం జరుగుతున్న దాడులను అరికట్టేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరారు. ఈ సమావేశంలో సమితి జాతీయ ఉపాధ్యక్షులు ఎం.లివింగ్ వాటర్, వుమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షులు ఫాస్టర్ తాటిపర్తి ఇమ్మానుయేలు తదితరులు పాల్గొన్నారు.



# ఎయిరిండియా విమానానికి 'ఎమర్జెన్సీ'.. ఉత్కంఠ నడుమ సేఫ్ ల్యాండింగ్!




తిరుచ్చి: ఎయిరిండియా విమానం గాల్లో ఉండగా.. పైలట్లు ఎమర్జెన్సీ ప్రకటించడం ఒక్కసారిగా కలవరానికి గురిచేసింది. హైడ్రాలిక్ వ్యవస్థ పనిచేయడం లేదని గుర్తించిన పైలట్లు.. తిరుచ్చి విమానాశ్రయాన్ని అప్రమత్తం చేశారు. తమిళనాడులోని తిరుచ్చి నుంచి బయల్దేరిన కొద్ది సమయానికే ఈ ఘటన చోటుచేసుకుంది. దీంతో తిరుచ్చి ఎయిర్‌పోర్టులో ల్యాండింగ్ కోసం ఏర్పాట్లు చేయడంతో ఉత్కంఠ పరిస్థితుల మధ్య సురక్షితంగా ల్యాండింగ్ చేశారు. ప్రయాణికులంతా సేఫ్‌గా ఉండటంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. ఎయిరిండియా విమానం 613 తిరుచ్చి నుంచి షార్జాకు శుక్రవారం సాయంత్రం బయలుదేరింది. ఆ సమయంలో విమానంలో 144 మంది ప్రయాణికులు ఉన్నట్లు సమాచారం. టేకాఫ్ అయిన కొద్ది సేపటికే హైడ్రాలిక్ వ్యవస్థ విఫలమైనట్లు పైలట్లు గుర్తించారు. ఈ విషయాన్ని ఏటీసీకి తెలియజేయడంతో అప్రమత్తమైన అధికారులు.. అత్యవసర ల్యాండింగ్‌కు అనుమతిచ్చారు. అత్యవసర పరిస్థితుల్లో విమానం సురక్షిత ల్యాండింగ్ కావాలంటే అందులో ఉన్న ఇంధనం నిర్దేశిత స్థాయి వరకు తగ్గాల్సి ఉంటుంది. అప్పుడే విమానం ల్యాండింగ్ చేసే వీలుంటుంది. ఈ నేపథ్యంలో సురక్షిత ల్యాండింగ్ కోసం ప్రయత్నించిన పైలట్లు.. దాదాపు రెండు గంటల పాటు విమానాన్ని గాల్లోనే చక్కర్లు కొట్టించారు. దీంతో ప్రయాణికుల భద్రతపై తీవ్ర ఆందోళన నెలకొంది. ఇదే సమయంలో ఏదైనా ప్రతికూల పరిస్థితి ఏర్పడితే ప్రమాద తీవ్రతను తగ్గించేందుకు ముందస్తు ఏర్పాట్లును సైతం చేశారు. 20 అంబులెన్సులు, 20 అగ్నిమాపక యంత్రాలతోపాటు పారామెడికల్ సిబ్బందిని ఎయిర్‌పోర్టులో సిద్ధంగా ఉంచారు. అయితే, ఎట్టకేలకు ఎయిరిండియా విమానం సురక్షితంగా ల్యాండ్ కావడంతో ప్రయాణికులు, అధికారులు, ప్రజలు ఊపిరిపీల్చుకున్నారు.

# వ్యాపార సముదాయంలో ముందుకు పోవాలి...కోసూరి



కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)

వ్యాపారంలో ఒకే సారి లాభాలు రావని కానీ నమ్ముకొని వ్యాపారం చేసే వారు అభివృద్ధి తో సముదాయాన్ని పెంచుకోవచ్చునని ఆత్మకమిటి చైర్మన్ కోసూరి.శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని తనికెళ్ళ మెయిన్ రోడ్ వద్ద షేక్.యాకుబ్ పాషా శుక్రవారం నూతనంగ ఏర్పాటు చేసిన పిస్తా హౌస్ షాపును కోసూరి. ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...వ్యాపార పోటిప్రపంచంలో జాగ్రత్తగా కస్టమర్లను ఆకర్షించాలని వ్యాపారం పెట్టిన మొదిటి ఏడాదిలో లాభాలు మిగలవనారు. పిస్తా హౌస్ షాప్ ప్రాపరిటర్ ను యాకుబ్ పాషా ను అభినందించారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు రాయల. పుల్లయ్య,దూదేకుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గాలిబ్ పాషా,మాజీ ఎంపిటిసి గుండ్ల.కోటేశ్వరరావు, చావగాని.పిచ్చయ్య, పోతురాజు,సురేష్,బండారు.శ్రీను, షేక్.రంజాన్ పాల్గొన్నారు.

# దుర్గాదేవి మండపం వద్ద హొూమం

## -ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్న -మండల సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షుడు గండు సతీష్



నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్

మండలం లోని అమ్మగూడెం గ్రామంలో దుర్గాదేవి మండపం వద్ద శుక్రవారం హొూమం నిర్వహించారు. సర్పంచ్ సంఘం మండల మాజీ అధ్య క్షుడు గండు సతీష్ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పాడి పంటలు సమృద్ధిగా పండాలని... ప్రజలు సుఖ సంతోషాలతో హొూమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# 16 నుంచి బెల్గావి రైలు పునరుద్ధరణ



సింగరేణి సూర్య మేజర్ న్యూస్

సింగరేణి(కారేపల్లి,అక్టోబర్11 బెల్గావి-మణుగూర్ రైలును ఈనెల 16 పునరుద్దిస్తున్నట్లు దక్షిణ మధ్య రైల్వే ప్రకటించింది. పండుగలను దృష్టిలో ఉంచుకోని స్పెషల్ ట్రైన్‌గా బెల్గావి ఎక్స్‌ప్రెస్‌ను ఈనెల 16వ తేది నుండి 2025 మార్చి 30వ తేది వరకు వారానికి నాల్గు రోజులు రైలు నడపటం జరుగుతుందని ప్రకటనలో తెలిపారు.

సోమ, గురు, ఆది, బుధ వారాల్లో మణుగూరు నుండి బెల్గావికి, ఆది, బుధ, శని, మంగళ వారాలల్లో బెల్గావీ నుండి మణూగూరు నడవనుంది. బెల్గావీ ఎక్స్‌ప్రెస్‌ఖమ్మం జిల్లాలో కేవలం గాంధీపురం స్టేజీలో మాత్రమే హాల్ట్ ఉంది.

# దసరా కానుకగా విద్యుత్తు శాఖ అనుమాన్ కార్మికుల జీతాలు పెంపు పట్ల హర్షం

## -ప్రభుత్వానికి, యాజమాన్యానికి కృతజ్ఞతలు

## - టిజి యుఇఇయు - సీఐటీయూ ఎన్.పి.డి.సి.ఎల్ కంపెనీ కార్యదర్శి ఎం.ప్రసాద్



ఖమ్మం : సూర్య మేజర్ న్యూస్

తెలంగాణ రాష్ట్ర యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ , టీజీ యుఇఇయు - సీఐటీయూ ఎన్.పి.డి.సి.ఎల్ విజ్ఞప్తుల పోరాటాల మేరకు ఎన్ పీడీసీఎల్ లో పనిచేస్తున్న అన్ మేన్ కార్మికులకు స్కిల్ వేతనాలు , ఐటిఐ లేని కార్మికులు జీతాలు పెంపుదల పట్లా యూనియన్ ప్రత్యేక కృతజ్ఞతలను టిజి యుఇఇయు - సీఐటీయూ ఎన్.పి.డి.సి.ఎల్ కంపెనీ కమిటీ తరపున కార్యదర్శి ఎం.ప్రసాద్ తెలియజేశారు .

# డి డి వో గా బాధ్యతలు స్వీకరించిన డా. సంఘమిత్ర



## 108 సిబ్బంది ఆధ్వర్యంలో ఘన సన్మానం

**ఆళ్ళపల్లి, సూర్య (మేజర్ న్యూస్) –** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డి ఎం హెచ్ ఓ మండల కేంద్రంలోని ప్రాథమిక వైద్యశాలలో విధులు నిర్వహిస్తున్న డాక్టర్ సంఘమిత్రను డీడీఓ గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది. శుక్రవారం డా.సంఘమిత్ర డిడిఓ గా బాధ్యతలు స్వీకరించిన సంధర్భంగా 108 సిబ్బంది ఆమెను శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం డా.సంఘమిత్ర మాట్లాడుతూ ప్రభుత్వ వైద్య సేవలను ప్రజలు వినియోగించుకోవాలని ఏ ఆరోగ్య సమస్య తలెత్తిన



తక్షణమే ప్రభుత్వ వైద్యశాలను సంప్రదించాలన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలతో సత్సంబంధాలు ఉన్నాయని వారికి ఏ ఆరోగ్య సమస్య తలెత్తిన వెంటనే పరిష్కరిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో 108 సిబ్బంది పైలట్ పరమసునీల్, బబ్లూ, బాగ్యమ్మ, ప్రేమలత, వైద్య సిబ్బంది హెచ్ వి రమాదేవి, శ్రీధర్ బాబు, మురళీమోహన్, నరేష్, సంజీత మారు, పాల్గొన్నారు.

# రతన్ టాటా మృతి దేశానికి తీరని లోటు- నయీమ్ ఖురేషి



**లక్ష్మీదేవిపల్లి,సూర్య (మేజర్ న్యూస్) –** రతన్ టాటా మృతి దేశానికి తీరని లోటుని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మైనార్టీ నాయకులు నయీమ్ ఖురేషి శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యాపారులకు దర్శనీకుడు ఎందరో వ్యాపారులకు గురువు ధనవంతుల జాబితాలో పేరు లేకపోయినా మంచితనంలో అపరకుబేరుడు సామాన్యుడీ కోసం ఆలోచించిన కోటీశ్వరుడు రతన్ టాటా అని కొనియాడారు. అతని నాయకత్వంలో టాటా గ్రూప్ భారతదేశంలో ప్రత్యేకంగా నిలిచిందన్నారు. గ్రాడ్యుయేట్ విద్యార్థులకు ఆర్థిక సాయం అందించడానికి కార్నెల్ విశ్వవిద్యాలయంలో 28 మిలియన్ డాలర్లు టాటా స్కాలర్షిప్ ఏర్పాటు చేసిందని, 2010లో టాటా గ్రూప్ ఫార్వర్డ్ బిజినెస్ స్కూల్లో ఎగ్జా క్యూటీవ్ సెంటర్ ను నిర్మించడానికి 50 మిలియన్ డాలర్లు విరాళంగా ఇచ్చిందని గుర్తు చేసారు. సంపదలో 65% విరాళంగా ఇచ్చిన ఘనత టాటా గ్రూప్ కే చెందుతుందన్నారు. పేద ప్రజలు సమాజంలో అవసరాలకు తగిన సాంకేతిక పరిజ్ఞానాన్ని అభివృద్ధి చేయడాని కి రతన్ టాటా ఎంతగానో కృషి చేయడం జరిగిందన్నారు.

# పోడు భూముల పట్టాలు మంజూరు చేయుటకు కృషిచేసిన అధికారులకు ధన్యవాదాలు : ఊకే రవి

**ములకలపల్లి,సూర్య(మేజర్న్యూస్)–** మండలంలోని గుట్టగూడెం, మంగలిగుట్ట చౌటిగూడెం,దమ్మపేట లోని మొండివరే, దురదపాడు, గండుగులపల్లి మరికొంత మందికి అలాగే ఇంకా 1500 మందికి అటవీ భూముల హక్కులు మంజూరు చేయుటకు అప్పటి గిరిజన సంక్షేమ శాఖ కమిషనర్ జడ్ చొంగ్తు మేడం,అలాగే అప్పటి కలెక్టర్ అనుదీప్, ఐటీడీఏ పీవో ప్రతీక్ జైన్ పై గ్రామాల గిరిజనులకు చేసిన సేవలు ఎప్పటికీ మరువలేనివని ఊకే రవి అన్నారు. ములకలపల్లి మండలం చౌటీగూడెం గ్రామంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో రవి మాట్లాడారు. నేడు పోడు భూముల పట్టాలు మంజూరు అయ్యాయి అంటే వారి పాత్ర ముఖ్యమని, ఆదివాసి సేన నాయకులు ఊకె రవి ఆధ్వర్యంలో కలవగా సానుకూలంగా స్పందించి చట్ట ప్రకారంగా చర్యలు తీసుకొని హక్కులు మంజూరు చేయించారని తెలిపారు. అనేకసార్లు అధికారులు కచ్చితంగా చట్టప్రకారం ఉంటే హక్కులు చేసి పెట్టే బాధ్యత మాది అని చెప్పిన విధంగానే ఈరోజు హక్కులు రావడం జరిగిందని ప్రతి ఒక్క అధికారికి ఆదివాసి సమాజం తరపున నాయకులు ఊకే రవి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసారు. కొంతమంది అక్రమార్కులు గతం లోనే మంజూరు అయిన హక్కులను,పట్టాలను అడ్డుపెట్టుకొని రేషన్ కార్డు, ఆధార్ కార్డు లింక్ చేస్తామని,సిస్టమ్ లో పని ఉన్నదని ఇంకా రకరకాల కారణాలతోటి ఎకరానికి ఇంత డబ్బులు చొప్పున గతంలో వసూలు



చేయడం ప్రారంభించారని,దానిని గమనించిన ఐటీడీఏ పీవో సమగ్ర విచారణ చేయాలని ఆదేశించారని తెలిపారు. ఇప్పుడు కూడా ఎప్పుడో చట్టప్రకారంగా మంజూరు అయిన వాటి విషయంలో రాజకీయం చేయాలని చూశారని ఎవరికో పుట్టిన బిడ్డకు నేనే తండ్రిని అని చెప్పుకోవడానికి ప్రయత్నించారని కానీ తేదీలు, ఆధారాలతో సహా ఉన్నాయని ఎవరు ఎన్ని వేషాలు వేసిన నిజాన్ని మార్చలేరని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి సేన నాయకులు సోడే శ్రీను, వగ్గెల వెంకటేశ్వర్లు, అశ్వారావుపేట మండల అధ్యక్షులు సోందేం సుమన్ బాబు,నాయకులు కురసం బాబురావు, కనితి వెంకటేష్, స్థానం శివ, కొరస సహదేవుడు, కీసరి నాగేశ్వరరావు, తాటి లక్ష్మడు, కురసం రమేష్, కుంజ ప్రేమ్ కుమార్, సోడియం సీతారాములు, కొరస వెంకటేష్, రామకృష్ణ, తదితర నాయకులు పాల్గొన్నారు.

# అమ్మవారిని దర్శించుకున్న టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు





**పాల్వంచ,సూర్య (మేజర్న్యూస్)–** శ్రీ దుర్గా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు సందర్భంగా పాల్వంచ పట్టణం పాల్వంచ బొల్లోరిగూడెంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు పట్టణ అధ్యక్షులు నూకల రంగారావుతో కలిసి పాల్గొన్నారు. నిర్వాహకులు వారికి ఘన స్వాగతం పలికి సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత ఆధ్యాత్మిక కార్యక్రమంలో పాలుపంచుకోవడం సంతోషంగా ఉందని, లోక క్షేమం కోసం అమ్మవారికి పూజలు చేయడం అన్నదానాలు నిర్వహించడం మంచి అలవాటు అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ నాయకులు కొమర్రాజు విజయ్, పాల్వంచ మండల బిసిసెల్ అధ్యక్షులు కట్టా సోమయ్య, అప్పారావు, నాగేశ్వరరావు, తెలంగాణ ఉద్యమకారుడు ఇజ్జిగాని రవిగౌడ్, ఎస్టీ సెల్ నాయకులు రాములు నాయక్, ఉస్సేన్ నాయిక్, లాలు నాయక్, యువజన కాంగ్రెస్ నాయకులు వీరమళ్ళ గణేష్, సురేష్, ఎన్ఎస్యూఐ నాయకులు భార్గవ్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రారంభించాలి





## జూలూరుపాడులో వ్యవసాయ మార్కెట్ ఏర్పాటు చేయాలి

## సీతారామ ప్రాజెక్టు నీళ్లు నేటికీ రైతులకు అందడం లేదు

## మంత్రులు భద్రాద్రి జిల్లాను అభివృద్ధి పరచాలి

## గుమ్మడి నరసయ్య,కెచ్చల రంగారెడ్డి ల డిమాండ్

**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) –** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అభివృద్ధిపై జిల్లా మంత్రులు దృష్టి సారించాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా రాష్ట్ర నాయకులు ఇల్లందు మాజీ శాసనసభ్యులు గుమ్మడి నరసయ్య,కెచ్చల రంగారెడ్డిలు డిమాండ్ చేసారు. శుక్రవారం జూలూరుపాడు మండల కేంద్రంలో జరిగిన పార్టీ జిల్లా సమావేశంలో నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రాష్ట్రాన్ని అభివృద్ధి పరుస్తామని ప్రకటించి నెలలు గడుస్తున్నా ప్రకటనలకే పరిమితమైందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం హామీలు ఇవ్వడంతోనే కాలయాపన చేస్తుందన్నారు. మాటల ప్రభుత్వం తప్ప చేతల ప్రభుత్వం కాదని విమర్శించారు. అట్టహాసంగా,ఆగమేఘాలపై ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రారంభించిన సీతారామ ప్రాజెక్టు నీళ్ళు నేటికీ జిల్లా రైతులకు అందలేదని ఎద్దేవా చేశారు. ఆ ప్రాజెక్టు నీళ్లను భద్రాది కొత్తగూడెం జిల్లాలో ప్రతి ఎకరాకు నీరందించేందుకు జిల్లా మంత్రులు కృషి చేయాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన 6 గ్యారెంటీలను తక్షణమే అమలు చేయాలని,పేదల సొంత ఇంటి నిర్మాణానికి తక్షణమే నిధులు మంజూరు చేసి ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. జూలూరుపాడు మండలంలో రైతాంగం పత్తి పంటను ప్రధానంగా పండిస్తున్నారని, పంట విక్రయించేందుకు ఉప మార్కెట్ యార్డు ఉన్నప్పటికీ సౌకర్యాలు లేక రైతులు,కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని,ఉప మార్కెట్ స్థానంలో శాశ్వత వ్యవసాయ మార్కెట్ ను ఏర్పాటు చేసి రైతులు,కార్మికుల ఇబ్బందులను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. శాశ్వత మార్కెట్ ఏర్పాటుతో పాటు నిధులు కేటాయించి కార్మికుల,రైతులకు భోజనం కొరకు షెడ్లను,విశ్రాంతి గదులను, మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని కోరారు. రైతు పండించిన పంటలు చేతికొస్తున్న తరుణంలో తుఫాను కారణంగా నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవడంలో ప్రభుత్వం తాత్సారం చేస్తుందని విమర్శించారు. నష్టపరిహారం తక్షణమే రైతుల ఖాతాల్లో వేయాలని, రైతుబంధు నేటికీ రైతు ఖాతాల్లో జమ కాకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్య తీరుకు నిదర్శనమన్నారు. తక్షణమే రైతుల ఖాతాల్లో రైతుబంధు జమ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. రైతులు పండిస్తున్న పంటలకు రాష్ట్ర ప్రభుత్వం గిట్టుబాటు ధరను అందించాలని కోరారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి ముద్దా బిక్షం,సహాయ కార్యదర్శి నాయిని రాజు,జిల్లా నాయకులు కేచ్చల కల్పన, ఎదులపురం గోపాల్ రావు, బానోత్ ధర్మ, మాచర్ల సత్యం అమరలపూడి రాము, గోకినపల్లి ప్రభాకర్ నోపా భాస్కర్,ఈసం శంకర్, మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నాగేంద్రబాబు పరామర్శించిన జిల్లా కాంగ్రెస్ నేత దొండపాటి




**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) –** మండల పరిధిలోని కాకర్ల గ్రామానికి చేసిన అన్నపురెడ్డి నాగేంద్రబాబు ను కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు దొండపాటి శ్రీనివాసరావు (వాసు) పరామర్శిం చారు. అనారోగ్యంతో చికిత్స పొంది కాకర్ల నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్న నాగేంద్రబాబు ప్రస్తుత ఆరోగ్య పరిస్థితి పై అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ముత్తినేని గోపి,మిరియాల కిరణ్ కుమార్,గోసి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
శనివారం 12, అక్టోబర్ 2024

# నేను రాజకీయ నాయకుని కాదు ప్రజా సేవకుని

## నేనున్నా నీకోసం అధైర్యపడకు అండగా నేనుంటా

## కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గద్దల రమేష్



**పాల్వంచ, సూర్య (మేజర్ న్యూస్)–** మండల పరిధిలోని దంతేలబోరా గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్త షేక్ చంటి ఇటీవలే రోడ్డు ప్రమాదానికి గురై ప్రమాదవశాత్తు కాలుకి బలమైన దెబ్బ తలగటంతో పాల్వంచ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మాజీ సర్పంచ్ గద్దల రమేష్ విషయం తెలుసుకొని శుక్రవారం ఆయన ఇంటి వెళ్లి పరామర్శించి మందుల నిమిత్తం రూ 3 వేలు ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా గద్దల రమేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ కార్యకర్త షేక్ చంటిని అధైర్య పడొద్దు అండగా నేనుంటా అని ధైర్యం చెప్పి కాలు సెట్టు అయ్యేంతవరకు హాస్పటల్ కి అయ్యే ఖర్చు అంతా నేనే భరిస్తానని వారికి హామీ ఇచ్చి ధైర్యం చెప్పారు. గత పది సంవత్సరాల నుంచి పార్టీ అధికారంలో లేకపోయినా పార్టీ అధికారంలోకి రావడం కోసం కష్టపడి పని చేసిన కాంగ్రెస్ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని రమేష్ అన్నారు.

# ఎస్సై రాణా ప్రతాప్‌ను సత్కారించిన కాంగ్రెస్ నాయకులు



**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్)** – జూలూరుపాడు ఎస్సై రాణా ప్రతాప్ ను మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు శాలువాతో సత్కరించారు. వరంగల్ జోన్ లో జరిగిన డ్యూటీమీట్ లో గోల్డ్ మెడల్ అవార్డు సాధించినందుకు అభినందనలు తెలిపారు. ఎస్సై కిరాణా ప్రతాప్ విధి నిర్వహణ పట్ల అంకిత భావంతో మెలుగుతూ ఉద్యోగంలో ఉన్నత స్థాయిలో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మాలోత్ మంగీలాల్ నాయక్, మాజీ ఎంపీటీసీ దుద్దుకూరి మధుసూదన్ రావు, కాంగ్రెస్ పార్టీ జిల్లా యువజన నాయకుడు దుద్దుకూరి సుమంత్, కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ మండల ప్రధాన కార్యదర్శి మాడుగుల నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# బతుకమ్మ పోటీలలో మహిళలకు పట్టు వస్త్రాలు అందజేత



**కొత్తగూడెం టౌన్ ,సూర్య (మేజర్ న్యూస్)–** కొత్తగూడెం పట్టణ ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు దారా నగేష్ ఆధ్వర్యంలో ఆర్యవైశ్య సత్రం లో జరిగిన బతుకమ్మ పండుగ వేడుకలకు సౌత్ ఇండియా షాపింగ్ మాల్ వారి సౌజన్యంతో మహిళలకు బహుమతులు అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమంనకు ముఖ్య అతిథిలు గా కంభంపాటి రమేష్ , జిల్లా మహాసభ అధ్యక్షులు దారా రమేష్ , చాంబర్ అఫ్ కామర్స్ అధ్యక్షులు కొదుమూరు శ్రీనివాస్, పల్లపోతు సాయిబాబా పాల్గొని బతుకమ్మ పోటీలలో అర్హులైన ఆర్యవైశ్య మహిళలకు పట్టు వస్త్రాలు బహుకరించారు. ఈ కార్యక్రమం లో పట్టణ కార్యదర్శి కొదుమూరు సురేష్, ఆర్గనైజింగ్ సెక్రటరీ గుణిపాటి సుధాకర్, కోశాధికారి నరేంద్రుల రిషి కుమార్, డి ఎస్ ఎస్ వి ఎం కే బాబు(దారా శ్రీనివాస్), కొయ్యడ నగేష్, కొయ్యడ శేఖర్, వందనపు శ్రీధర్, వందనపు రాము, ఉప్పల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మిషన్ భగీరథలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికుల సమస్యల పరిష్కారానికై కృషి చేస్తాం

## రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, డిసిఎంఎస్ చైర్మన్ కొత్వాల



**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)–** మిషన్ భగీరథలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులు చాలీచాలని జీతాలతో పనిచేస్తున్నారని, వారి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి, పరిష్కారానికై కృషి చేస్తామని రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్, డిసిఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. మిషన్ భగీరథకు నూతనంగా ఏర్పడిన ఐఎన్‌టియూసి కార్మిక విభాగం కార్మికులు శుక్రవారం పాత పాల్వంచలో కొత్వాల స్వగృహానికి వెళ్లి తమ సమస్యలు ఏకరువుపెట్టారు. అనంతరం కొత్వాల ను శాలువా, బొకేలతో సన్మానించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ కంపెనీలు కార్మికులకు సకాలంలో జీతాలు అందించాలని, పిఎఫ్ , ఈఎస్ఐ లు కట్టేల చర్యలు తీసుకునేలా కృషి చేస్తామన్నారు. వారికి ఉద్యోగ భద్రత కలిగేలా కంపెనీలు సహకరించాలని, ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి, వారికి తగు న్యాయం జరిగేలా కృషి చేస్తామని కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ యర్రంశెట్టి ముత్తయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న, మిషన్ భగీరథ ఐఎన్‌టియూసి విభాగం జిల్లా అధ్యక్షులు పి సుమన్ రెడ్డి, ఉపాధ్యక్షులు ఎం చంద్రశేఖర్, పాండురంగారావు, డి ప్రభాకర్, టి అనిల్ కుమార్, ఎస్ కే అక్బర్, యూ సాయి ప్రసాద్, డి శాంతన్, కాంగ్రెస్ నాయకులు వై వెంకటేశ్వర్లు, బాలినేని నాగేశ్వరరావు, కాపర్తి వెంకటాచారి, కందుకూరి రాము, యర్రంశెట్టి మధు, పైడిపల్లి మహేష్, శాంతివర్ధన్, దానిమేలు, నాగరాజు, నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# బతుకును కోరుకునే పూలపండుగ





## దసరా పండుగ తెలంగాణా సంస్కృతికి ప్రతిభింభం

## మహిళలు సంతోషంగా ఉంటేనే దేశం షుబిక్షంగా ఉంటుంది

## ప్రకృతిని కాపాడుకునే భాధ్యతను గుర్తుచేసే పండుగ బతుకమ్మ

## పండుగలు ఐకమత్యానికి వేదికలు కావాలి

## కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు

## మహిళలతో ఆడిపాడిన ఎమ్మెల్యే

**పాల్వంచ, సూర్య (మేజర్ న్యూస్)–** అందరూ బాగుండాలని మహిళలు కోరుకునే పండుగ బతుకమ్మ పండుగని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. నవరాత్రి ఉత్సవాల సందర్భంగా గురువారం పాల్వంచ పట్టణ ప్రంతాల్లోని పలు బస్తీల్ల్ జరిగిన సద్దుల బతుకమ్మ వేడుకల్లో పాల్గొని మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మహిళలతో కలిసి ఆడి పాడి ఉత్సహపర్చారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ బతుకమ్మ, దసరా తెలంగాణ సాంస్కృతికి ప్రతిభింబమని, దేశంలో, ప్రపంచదేశాల్లో స్థిరపడిన తెలంగాణా కుటుంబాలు గుణంగా జరుపుకునే పండుగ అని అన్నారు. మహిళలు సంతోషంగా ఉంటే దేశం షుబిక్షంగా ఉంటుందని అన్నారు. ప్రతి ఒక్కరు ప్రకృతిని కాపాడుకోవాల్సిన అవసరాన్ని గుర్తు చేసేందుకు బతుకమ్మ పండుగ దోహదపడుతుందన్నారు. అనాదిగా వస్తున్న ఈ పండుగను గతంలో హైజాక్ చేసే ప్రయత్నాలు జరిగాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా, మున్సిపల్ కమిషనర్ దాకా నాయక్, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చందగిరి శ్రీనివాస రావు, సలిగంటి శ్రీనివాసరావు, పట్టణ కార్యదర్శి అడుసుమిల్లి సాయిబాబా, మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచంద్రరావు, జిల్లా సమితి సభ్యులు బండి నాగేశ్వరరావు, ఉప్పుశెట్టి రాహుల్, నునవత్ గోవింద్, నాయకులు శనగరపు శ్రీనివాసరావు, వైఎస్ గిరి, వేములపల్లి శేఖర్, భూక్యా విజయ్, రంజిత్, అజయ్, రవి, వెంకన్న, రామమోహన్ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి ఉపరితల గనిలో ఉజ్వల సింగరేణి- ఉద్యోగుల పాత్ర కార్యక్రమం నిర్వహణ




**టేకులపల్లి, సూర్య ( మేజర్ న్యూస్ )–** కోయగూడెం ఉపరితల గని ఆవరణలో ఉజ్వల సింగరేణి– ఉద్యోగుల పాత్ర అనే కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించి నట్లు సింగరేణి అధికారులు తెలిపారు. ఏరియా జియం జాన్ ఆనంద్ అధ్యక్షతన ఇల్లందు శాసన సభ్యులు కోరం కనకయ్య ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు.సింగరేణి కాలరీస్ సుస్థిర భవిష్యత్ కోసం, సంస్థ ఆర్థిక స్థితి గతులపై ఉద్యోగులకు పూర్తి అవగాహన ఉండాలని , లాభాల వాటా పంపిణీలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి .విక్రమార్క మల్లు ఆదేశించినట్లు, సింగరేణి వ్యాప్తంగా ఉజ్వల సింగరేణి – ఉద్యోగుల పాత్ర అన్న అంశంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, సింగరేణి ఉద్యోగులు తమ పనితీరును మరింత మెరుగు పరుచుకోకపోతే కంపెనీ మనుగడ చాలా కష్టమని, పని సంస్కృతిలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకురావడానికి కార్మికులతో పాటు కార్మిక సంఘాలు కూడా సహకరించాలని కోరారు. సింగరేణి కార్మికులు యంత్రాలను పూర్తి సమయం వినియోగించాల్సిన అవసరం ఉందని, లేదంటే సింగరేణి సంస్థ మనుగడ ప్రమాదంలో పడుతుందని హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, సింగరేణి యాజమాన్య%శీ% కలిసి సింగరేణి సంస్థ భవిష్యత్తులో నిర్వహించబోయే నూతన విధానాలపై ఉద్యోగులందరికీ అవగాహనా కలిగించుట కొరకు, బొగ్గు గనులపై ఉజ్వల సింగరేణి– ఉద్యోగుల పాత్ర అనే కార్యక్రమన్ని నిర్వహించి , ఉద్యోగులకు ,ఒప్పంద కార్మికులందరికి సంపక్తి భోజనాలు నిర్వహించాలని ,కంపెనీ భవిష్యత్తు ప్రణాళికలు, కార్మికులకు సంస్థ అందించే సంక్షేమ కార్యక్రమాలు, ఆర్థిక సంవత్సరంలో కంపెనీ ఉత్పత్తి లక్ష్యాల ను సాధించడానికి కార్యచరణ (ప్రణాళిక) రూపొందించడం, నూతన గనులు, థర్మల్, సోలార్ విద్యుత్, పంప్ స్టోర్ పవర్ ప్లాంట్, ఇతర వ్యాపార విస్తరణ అంశాలపై ఉద్యోగులకు, పవర్ పాయింట్ ద్వా రా అ వ గా హ న క ల్పిం చి ం ద న్నా రు .ఈకార్యక్రమంలోఎస్.ఓ.టు.జి.యం బొల్లం వెంకటేశ్వర్లు, అధికారుల సంఘం అధ్యక్షుడు శివ ప్రసాద్, ఏ.జి.ఎం(ఐ.డి)యం.గిరిధరరావు, ప్రాజెక్ట్ ఆఫీసర్ శ్రీనివాస రావు, మేనేజర్ సౌరబ్ సుమన్, డి.జి.ఎం (పర్సనల్) జీవీ మోహన్ రావు, డిజియం సర్వే బాలాజీ నాయుడు, సుధాకర్, మధు బాబు, మహేష్, అంజి రెడ్డి, గుర్తింపు సంఘం డిప్యూటి జనరల్ సెక్రటరీ సారయ్య, ప్రతినిధ్య సంఘం బ్రాంచ్ కార్యదర్శి నాగేశ్వరరావు ఇతర అధికారులు ,ఉద్యోగులు పాల్గొన్నారు.

# సింగరేణి ప్రధాన కార్యలయములో "ఉజ్వల సింగరేణి ఉద్యోగుల పాత్ర" పై అవగాహన కార్యక్రమం






**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)-** సింగరేణి సంస్థ స్థితి గతులు, బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకత, లాభాల్లో వృద్ధి, వివిధ రంగాల్లో విస్తరణ అంశాలు భవిష్యత్ ప్రణాళికలు వంటివి ప్రతి ఒక్క ఉద్యోగికి అవగాహన కల్పించాలనే ఉద్దేశం తో సింగరేణి అన్నీ ఏరియాలలో ఉద్యోగులకు "ఉజ్వల సింగరేణి ఉద్యోగుల పాత్ర" పై అవగాహన కార్యక్రమం సింగరేణి ప్రధాన కార్యాలయములో శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిలుగా ఖమ్మం నియోజకవర్గ ఎంపి రామసహాయం రఘురామి రెడ్డి , కొత్తగూడెం నియోజక వర్గ ఎంఎల్ఏ కూనంనేని సాంబశివ రావు, సింగరేణి డైరక్టర్ (ఈ, ఎం) అండ్ (ఆపరేషన్స్) డి.సత్యనారాయణ రావు, డైరక్టర్ (పి,పి) పా జి వేంకటేశ్వర రెడ్డి హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ముందుగా తెలంగాణ రాష్ట్ర గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ,రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ,ఇంధన శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క, సింగరేణి సంస్థ సి, ఎండి ఎన్.బలరామ్, సందేశాన్ని దృశ్య రూపంలో ఉద్యోగులందరికి ప్రదర్శించారు. ఖమ్మం నియోజకవర్గ ఎంపి రామసహాయం రఘురామి రెడ్డి సింగరేణి ప్రధాన కార్యాలయము నందు అన్ని డిపార్ట్మెంట్ల ఉద్యోగులు, అధికారులతో ముఖా ముఖి మాట్లాడారు. కొత్తగూడెం నియోజకవర్గ ఎంఎల్ఏ కూనంనేని సాంబశివ రావు మాట్లాడుతూ దక్షిణ భారత దేశంకి వెలుగులు కురిపించిన సంస్థగా సింగరేణికి 100 సంవత్సరాలకు పైగా మంచి పేరు ప్రఖ్యాతలు ఉన్నాయని అలాంటి సింగరేణి సంస్థ భవిష్యత్తులో కూడా అదే విధముగా లో ఎక్కువ మంది కార్మికులు ఉండేలా సంస్థ ని అభివృద్ధి పథం లో నడిపించాలని, ఉపరితల గనుల వలె భూగర్భ గనులను కూడా లాభాలలోకి తీసుకురావటానికి ప్రతి ఒక్క ఉద్యోగి కృషి చేయాలని మరియు సింగరేణి సంస్థ పురోభివృద్ధి, ఉజ్వల భవిషతుకు కార్మికులు, ఉద్యోగులు, అధికారులు సమిష్టిగా శ్రమించాలని అన్నారు. ఈ సందర్భంగా డైరక్టర్(పి, పి) పా జి వేంకటేశ్వర రెడ్డి మాట్లాడుతూ రాబోయే రోజుల్లో సింగరేణి సంస్థ ఈ పోటీ ప్రపంచం లో నిలదొక్కు కోవాలంటే సింగరేణి సంస్థ తీసుకొనవలసిన భవిష్యత్ ప్రణాళికలు, సవాళ్ళు, ఉద్యోగుల బాధ్యత ,తీసుకొనవల్సిన చర్యలు , ఉద్యోగులు పోషించవలసిన పాత్ర పై ప్రతీ ఒక్క ఉద్యోగికి అవగాహన కల్పించాలనేదే ఈ"ఉజ్వల సింగరేణి ,ఉద్యోగుల పాత్ర" అవగాహన కార్యక్రమ ముఖ్య ఉద్దేశం అని ప్రైవేట్ సెక్టార్ కంపనీలతో పోల్చుకుంటే ఉత్పత్తి వ్యయం తగ్గించుకొని వినియోగదారులకు నాణ్యమైన బొగ్గును సరఫరా చేయాలని కోరారు. ముఖ్యముగా భూ గర్భ గనులలో ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించుకొని రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తి చేయాలని తద్వారా ఉపరితల గనుల వలె భూ గర్భ గనులను కూడా లాభాల బాటలో కి తీసుకురావచ్చని తెలిపారు. సింగరేణి సంస్థ ఇప్పటివరకు బొగ్గు ఉత్పత్తి పై మాత్రమే ఆధారపడినది అని సంస్థ భవిష్యత్తులో కూడా మనుగడ సాధించాలంటే మనమందరం సమిష్టి కృషితో , నిబద్ధతతో పని చేయాలని, రాబోయే రోజులలో ఈ ఉజ్వల సింగరేణి సంస్థ కోసం ప్రతి ఒక్కరూ శ్రమించాలని, , కేవలం బొగ్గు మాత్రమే కాకుండా ఇతర ఖనిజ పరిశ్రమల్లోకి కూడా సింగరేణి సంస్థ విస్తరించడానికి కృషి చేస్తున్నామని తెలిపారు. అనంతరం జిఎం(ఎంఎస్) టి.సురేష్ బాబు కార్మికులకు సంస్థ వాస్తవ పరిస్థితుల్ని, ఉత్పత్తి వ్యయం తగ్గింపు, 2023-24 సంవత్సరం లో కంపనీ సాదించిన కంపనీ లక్ష్యం, 2024-25 ఆర్థిక సంవత్సరం లో కంపనీ లక్ష్యాలు, సెప్టెంబర్ నెల వరకు సాదించిన ఉత్పత్తి లక్ష్యం, ఉద్యోగుల హాజరు శాతం పెంచటం, ఓబి ఉత్పత్తి పెంచటం, భూగర్భ, ఉపరితల గనులలో యంత్రాల పని సామర్థ్యాన్ని పూర్తి స్థాయిలో వినియోగించటం, సింగరేణి సంస్థలో అమలవుతున్న సంక్షేమ కార్యక్రమాలు, కంపనీ భవిష్యత్ ప్రణాళికలు, ముందున్న సవాళ్ళు, కంపనీ లక్ష్యాలు సాదించటానికి ఉద్యోగులు చేయవలసిన విధుల గురించి దృశ్య రూపంలో వివరించారు. ఈ కార్యక్రమం లో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా , గుర్తింపు సంఘం (ఏఐటియూసి) %-%జనరల్ సెక్రటరీ కే.రాజ్ కుమార్, అడ్వైసర్ డి.శేషయ్య, ప్రాతినిధ్య సంఘం (ఐఎన్టియూసి) జనరల్ సెక్రటరీ సి.త్యాగరాజన్, కార్పొరేట్ సిఎంఓఏఐ అధ్యక్షుడు ఎం.విజయ భాస్కర్ రెడ్డి, జిఎం(ఎంఎస్) టి.సురేష్ బాబు, జిఎం(డబల్యూఎస్, ఈఎం) ఫిట్జరాల్డ్ జేసురత్నం, జిఎం(పర్చేస్) ఎం.సుబ్బారావు, జిఎం(ఎఫ్, ఏ)ఎం.సుబ్బారావు, జిఎం(పర్సనల్) ఐఆర్, పిఎం కవితా నాయుడు, జిఎం(సిపిపి) ఏ.మనోహర్, జిఎం(పర్సనల్) వెల్ఫర్ ,ఆర్సి సామ్యూల్ సుధాకర్, కార్పొరేట్ లోని వివిధ విభాగాల జనరల్ మేనేజర్లు, అధికారులు, యూనియన్ నాయకులు, ఉద్యోగులు, పాల్గొన్నారు.

## ఉజ్వల సింగరేణి - ఉద్యోగుల పాత్ర అంశంపై అవగాహన సదస్సు





**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)-** కొత్తగూడెం ఏరియా లోని ఏరియా వర్క్ షాప్ , పద్మావతి ఖని మైన్‌లో ఉజ్వల సింగరేణి - ఉద్యోగుల పాత్ర అన్న అంశంపై అవగాహన సదస్సు కార్యక్రమంను కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం షాలేం రాజు ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఎంపీ రామసహాయం రఘురామరెడ్డి, సరినిక ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి సంస్థ ఉజ్వల భవిష్యత్తు బాధ్యత ఉద్యోగులపై ఉందని అన్నారు. అలాగే నూతన బొగ్గు గనులు రావడం కొరకు మా వంతు కృషి చేస్తామని సింగరేణిని కాపాడుకోవడం మన బాధ్యత అని వారు తెలియజేశారు. ఏరియా జిఎం మాట్లాడుతూ కంపెనీ స్థితిగతులను మల్టీ డిపార్ట్మెంట్ కమిటీ ద్వారా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ తో వివరిస్తున్నామని తెలియజేశారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరాం, సలహా సూచనలను అనుసరించి ఉద్యోగులకు సింగరేణి సంస్థ స్థితిగతులను వివరించి వారి అభిప్రాయాలను పరిగణలోకి తీసుకొని సంస్థ పురోభివృద్ధికై కృషి చేయాలన్నారు.అలాగే మల్టీ డిపార్ట్మెంట్ కమిటీ సభ్యులు వివరాల ప్రకారం సంస్థ ముందుకు సాగాలంటే విద్యావంతులైన ఉద్యోగులు, యంత్రాల పని గంటలు పెంచుకొని నాణ్యమైన బొగ్గు ఉత్పత్తిని రక్షణతో సాధించాలని ఈ సందర్భంగా వారు కోరారు. ఈ కార్యక్రమములో కొత్తగూడెం ఏరియా ఎస్ఓ టు జిఎం జి.వి. కోటి రెడ్డి, కొత్తగూడెం ఏరియా ఏఐటియుసి బ్రాంచ్ సెక్రటరీ వి. మల్లికార్జునరావు, ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, కొత్తగూడెం అధికారుల సంఘం బ్రాంచ్ సెక్రటరీ ఏ ఉపేంద్ర బాబు, ఏజీఎం(ఫైనాన్స్) కే.హన సుమలత, డిజిఎం (పర్సనల్), బి.శివకేశవరావు, డిజిఎం (ఐఈడి) ఎన్.యోహన్, పివికె.5ఇంక్లైన్ మైన్ ఏజెంట్ బి.రవీందర్, ప్రాజెక్టు ఆఫీసర్ జికెఓసి శ్రీ రమేష్, డిజిఎం (ఈ,ఎం) టి శ్రీకాంత్, డిజిఎం (ఈ,ఎం) కె సూర్యనారాయణ రాజు, ఏరియా సర్వే ఆఫీసర్ ఎస్. సదానందం, పివికె.5ఇంక్లైన్ మైన్ మేనేజర్, శ్యాం ప్రసాద్, ఏరియా క్వాలిటీ మేనేజర్ మదన్మోహన్, ఏరియా ఎన్విరాన్మెంట్ మేనేజర్ టి.సత్యనారాయణ, సెక్యూరిటీ ఆఫీసర్ వి శ్రీనివాసరావు, రెస్క్యూ మేనేజర్ బి.అనంతరామయ్య, జికెఓసిమేనేజర్ మురళి, సీనియర్ పిఓలు ఎం.మురళి, హరీష్, సీనియర్ ఎస్టేట్ ఆఫీసర్ బి.తౌర్య, జిఎం ఆఫీస్ ఫిట్ సెక్రటరీ కే సౌజన్య, సిహెచ్ సాగర్, సిహెచ్.సాగర్, కొత్తగూడెం ఏరియాలోని అధికారులు, ఉద్యోగులు, పర్సనల్ డిపార్ట్మెంట్ సిబ్బంది, కాంటాక్ట్ కార్మికులు,ు ఇతర సభ్యులు పాల్గొన్నారు.

## గోల్డ్ మెడల్ సాధించిన ఎస్సై రాణా ప్రతాప్ కు సన్మానం

**జూలూరుపాడు,సూర్య (మేజర్ న్యూస్)** జూలూరుపాడు సబ్ ఇన్స్పెక్టర్ బానోత్ రాణా ప్రతాప్ ను కొత్తగూడెం డిఎస్పి అబ్దుల్ రెహమాన్ సమక్షంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సేవాదళ్ ప్రధాన కార్యదర్శి కొదుమూరి కోటేశ్వరరావు, టిపిసిసి భద్రాద్రి జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ నవీన్ రాథోడ్ శాలువాతో సత్కరించారు. వరంగల్ జిల్లాలో నిర్వహించిన పోలీసు డ్యూటీ మీట్ లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండల పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ రాణా ప్రతాప్ పోలీస్ కు సంబంధించిన ప్రోగ్రాం ఎబిలిటీ సబ్జెక్టులో రాష్ట్రంలోనే ప్రధమునిగా నిలిచి గోల్డ్ మెడల్ సాధించిన సందర్భంగా అభినందనలు తెలిపి మిఠాయిలు పంచారు. రాణా ప్రతాప్ ఉద్యోగంలో ఉన్నత స్థాయి పదవులు పొందాలని ఆకాంక్షించారు.



## తొమ్మిదో రోజు మహిషాసురమర్దిని అవతారంలో అమ్మవారు



**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-** దేవీ శరన్నవరాత్రుల సందర్భంగా టేకులపల్లి బ్రహ్మం గారి వీధిలో కొలువుదీరిన దుర్గామాత మండపం వద్ద నేడు పురోహితులు మంతోజు పవన్ ఆచార్యులు వేదమంత్రాల నడుమ నిర్వహించిన మహా చండీయాగంలో పలువురు దంపతులు పాల్గొని అమ్మవారి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. తొమ్మిదో రోజు మహిషాసురమర్ధిని అవతారంలో అమ్మవారు దర్శనం ఇచ్చారు. టేకులపల్లి కోదండ రామాలయంలో, బోడు, కోయగూడెం గ్రామాల్లో కూడా తొమ్మిదో రోజు పూజలు ఘనంగా నిర్వహించారు. కోదండ రామాలయంలో అన్నదాన కార్యక్రమం చేపట్టారు. అన్ని విగ్రహాల వద్ద అమ్మవారి చీరెలను వేలం వేశారు.

## పద్మశాలి బజార్లో అన్నసంతర్పణ



**చర్ల, సూర్య(మేజర్‌న్యూస్)-** చర్ల మండలంలో శ్రీదేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. ఉత్సవాలలో భాగంగా శుక్రవారం మండల కేంద్రంలోని పద్మశాలి బజార్‌లో శ్రీ విజయ దుర్గ నవరాత్రుల ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అన్న దానం నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమానికి మండలంలోని వివిధ గ్రామాల నుండి సుమారు 2000 మంది భక్తులు హాజరై అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు, భవానీ మాలధారులు, మహిళలు పాల్గొన్నారు.

## మండల ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలిపిన మాజీ జడ్పీటీసీ పైడి వెంకటేశ్వరరావు..



**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్)-** మండల ప్రజలకు, అధికారులకు, రాజకీయ నాయకులఅందరికి మాజీ జడ్పీటీసీ పైడి వెంకటేశ్వరరావు విజయ దశమి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలందరూ సుఖ సంతోషాలతో, కుటుంబ సభ్యులతో దసరా పండుగను జరుపుకోవాలని ఆయన కోరారు. అమ్మవారి దయ అందరిపై ఉండాలని ప్రార్థిస్తున్నానని తెలిపారు.